




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 29 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 180

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. షష్టి ను.1.17, శ్రవణం ఉ.8.39, వర్జ్యం ను.12.26 నుంచి 1.57 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 220 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులకు లోనయ్యాయి. రిలయన్స్, ఎయిర్టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి

## నార్త్ ప్రజల్ని మభ్యపెడుతున్న అమిత్‌షా



2లో

- ఉద్దేశపూర్వకంగానే సౌత్‌లో ఫలితాలపై గందరగోళం సృష్టి
- ఏపీలో అత్యధిక సీట్లు ఎలా సాధించబోతున్నారు
- ఈసీ నిజాయితీగా వ్యవహరించడం లేదన్న సజ్జల
- మాచర్ల విషయంలో ఈసీ నిష్పక్షపాతంగా విచారణ చేయడం లేదు

## అనూకూల తీర్పులు ఇవ్వని జడ్జీలపై గూండాలను వదులుతారా?



2లో

- సీఏఏను ఎవరూ ఆపలేరని ధీమా
- టీఎంసీపై పలు అంశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశ్నల వర్షం
- పశ్చిమబెంగాల్‌లో ప్రధాని సుడిగాలి ప్రచారం

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారం సాగించారు. తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనూకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది.*

*ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు.*

## ఉనికే లేని పార్టీకి 400 స్థానాలా?

- భాజపా ప్రచారం చేయడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా
- అన్ని సీట్లు ఎలా గెలుచుకోగలదని నిలదీత
- ప్రస్తుత ఎన్నికల్లో భాజపా అనేక సీట్లను కోల్పోతోంది
- ఇండియా కూటమి పుంజుకుంటోందని మరువద్దు
- కనీసం 200 సీట్లు రావడమూ కష్టమే

*సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు గెలవడం ఖాయమని కేంద్రంలోని భాజపా పలుమార్లు ప్రచారం చేయడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో ఉనికిలో లేని ఆ పార్టీ అన్ని స్థానాలను ఎలా గెలుచుకోగలదు అని ఎద్దేవా చేశారు.*



6లో

## ఆంధ్రప్రదేశ్‌లో 144 సెక్షన్

- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- 20 కంపెనీల కేంద్ర బలగాల మోహరింపు
- అనుమానం ఉన్న ప్రాంతాల్లో మెరుపు దాడులు
- కార్డన్ సెర్చ్ పేరిట తనిఖీలు
- ర్యాలీలు, ఊరేగింపులపై నిషేధం
- బాణాసంచాపై కూడా ఆంక్షలు



2లో

*ఐదు రోజులే ఇంకా ఐదు రోజులే. కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉత్కంఠ పెరిగిపోతోంది. అందరి సందేహాలు, పార్టీ అంచనాలు, గెలుపు లెక్కలు తేలే సమయం వచ్చేస్తోంది. ఎవరు గెలుస్తారు అనే ప్రశ్న ఓవైపు ప్రజలను, నేతలను గ్రిల్ చేస్తుంటే కౌంటింగ్ సజావుగా ఎలా జరపాలనే సందేహం అధికారులను వేధిస్తోంది. ఎవరి ప్లాన్ ఏంటీ... ఎవరి మదిలో ఏముంది ఎవరు ఎక్కడ ఎలాంటి విధ్వంసానికి దిగుతారో అన్న అనుమాన వారిలో ఉంది.*

## సంక్షోభంలో ప్రపంచం



- భారత్‌కు బలమైన నేత అవసరం
- అనేక సంఘర్షణలతో ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులు
- భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్

వివరాలు-6లో

## రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా పట్టించుకోరా?



2లో

- కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను తీసుకొచ్చే ఏర్పాట్లు ఏవీ?
- సిఎస్ జవహర్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ
- మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలని డిమాండ్
- ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న నకిలీ ఏజెన్సీలు
- ఆంధ్రప్రదేశ్ నుంచే ఏకంగా 150 మందికిపైగా తరలించారనే ప్రచారం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




మనల్ని జనం మరిచిపోయేలా చేద్దామనుకుంటున్నారేమో సార్

## తెలంగాణలో ఎలాంటి ఘర్షణలు లేవు

- ఏపీలో ఎన్నికల హింసపై సీఎం రేవంత్ రియాక్షన్
- ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు
- రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా చర్యలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



3లో

## పారిశ్రామిక వేత్తలను కాపాడేందుకే మోడీ వచ్చాడు



- గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ వంటి పారిశ్రామిక వేత్తలకు ప్రధాని
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలపై రాహుల్ మండి పాటు

వివరాలు-6లో

## కాకతీయ కళాతోరణం రాచరిక పోకడనా?

- తెలంగాణలో పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలాగా మారింది
- ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్
- అధికారిక చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండదన్న సీఎం రేవంత్ రెడ్డిపై మండిపాటు



వివరాలు-3లో



# పారిశ్రామిక వేత్తలను కాపాడేందుకే భగవంతుడు మోడీని పంపాడు..!

● గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ వంటి పారిశ్రామిక వేత్తలకు ప్రధాని ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలను రాహుల్ మండి పాటు

న్యూఢిల్లీ: "ఆ పరమాత్ముడే నన్ను ఇక్కడకు పంపాడు" అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ వంటి పారిశ్రామిక వేత్తలకు సాయం చేసేందుకే ఆయనను పరమాత్మ పంపారని వ్యాఖ్యానించారు. ఉత్తర్రపదేశ్‌లోని డియోరియాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ, రైతులు, కార్మికులకు సేవలందించేందుకు మోదీని భగవంతుడు పంపలేదన్నారు. "అందరూ జీవసంబంధితులే. మోదీ మాత్రం అలా కాదు. ఆయనను అంబానీ, అదానీలకు సాయం చేయడం కోసం పరమాత్మ ప్రత్యేకంగా పంపించాడు. రైతులు, కార్మికులను ఆదుకునేందుకు కాదు. ఆయనను పరమాత్మే పంపించి ఉంటే పేదలు, అన్నదాతలను ఆదుకుని ఉండేవారు. అలా కాదంటే ఆయన ఏ తరహా పరమాత్ముడని అనుకోవాలి? మోదీకి చెందిన పరమాత్ముడుగానే అనుకోవాలి" అని రాహుల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 'అగ్నిపథ్' పథకాన్ని చెత్తకుప్పలో పడేస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితికి చరమగీతం పాడతామని హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 144 సెక్షన్

● ఎన్నికల సంఘం కీలక నిర్ణయం ● 20 కంపెనీల కేంద్ర బలగాల మోహరింపు ● అనుమానం ఉన్న ప్రాంతాల్లో మెరుపు దాడులు ● కార్డన్ సెర్చ్ పేరిట తనిఖీలు ● ర్యాలీలు, ఊరేగింపులపై నిషేధం ● బాణాసంచాపై కూడా ఆంక్షలు

అమరావతి : ఐదు రోజులే ఇంకా ఐదు రోజులే. కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉత్కంఠ పెరిగిపోతోంది. అందరి సందేహాలు, పార్టీ అంచనాలు, గెలుపు లెక్కలు తేలే సమయం వచ్చేస్తోంది. ఎవరు గెలుస్తారు అనే ప్రశ్న ఓవైపు ప్రజలను, నేతలను గ్రిల్ చేస్తుంటే కౌంటింగ్ సజావుగా ఎలా జరపాలనే సందేహం అధికారులను వేధిస్తోంది. ఎవరి ప్లాన్ ఏంటీ... ఎవరి మదిలో ఏముంది ఎవరు ఎక్కడ ఎలాంటి విధ్వంసానికి దిగుతారో అన్న అనుమాన వారిలో ఉంది. అందుకే అలాంటి వాటికి ఆస్కారం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర బలగాలను భారీగా ఈసారి రంగంలో దింపుతోంది ఎన్నికల సంఘం. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కోసం 20కంపెనీల బలగాలను బందోబస్తు కోసం ఆంధ్రప్రదేశ్‌లోకి దింపుతోంది ఎన్నికల సంఘం. ఇప్పటికే ఘర్షణలతో హీటెక్కిన పల్నాడు, చంద్రగిరి, తాడిపత్రితోపాటు ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో ఈ బలగాలను మోహరించబోతున్నారు. ఆయా ప్రాంతాల్లో అణువణువూ గాలించి అనుమానితలను అదుపులోకి తీసుకోనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోనున్నారు.కేంద్ర బలగాలు ఉన్న ప్రాంతంతోపాటు మిగతా ప్రాంతాలపై కూడా ఎన్నికల సంఘం నజర్ పెట్టింది.

అందుకే లెక్కింపు రోజున ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 144 సెక్షన్ విధిస్తున్నట్టు ప్రకటించింది. ఆ రోజు ప్రజల రోజు వారి పనులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో జూన్ ఆరో తేదీ వరకు ర్యాలీలు, ఊరేగింపులపై నిషేధం ఉంది. అదే టైంలో బాణాసంచాపై కూడా ఆంక్షలు పెట్టారు. లెక్కింపు రోజున ఘర్షణలు జరిగేందుకు ఏమాత్రం ఆస్కారం లేకుండా పోలీసు శాఖ పటిష్ట చర్యలు తీసుకుటోంది. అనుమానం ఉన్న ప్రాంతాల్లో మెరువు దాడులు చేస్తోంది. కార్డన్ సెర్చ్ పేరిట తనిఖీలు చేపట్టి అనుమానితులను అదువులోకి తీసుకుంటోంది. బయట వ్యక్తులు ఎవరైనా ఉంటే వారి పూర్తి వివరాలు తెలుసుకుని వారిని వెళ్లిపోవాల్సిందిగా హెచ్చరిస్తోంది. వారికి కౌన్సిలింగ్ ఇస్తోంది. మరోవైపు పేలుడు పదార్థాలు, ఇతర మారణాయుధాయలపై కూడా నిఘా పెట్టింది పోలీసు శాఖ. కార్డన్ సెర్చ్‌లో భాగంగా కాలం చెల్లిన వాహనాలను, ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు పోలీసులు. అనుమానం ఉన్నప్రాంతంలో ప్రతి ఇంచ్ వెతుకుతున్నారు. అక్కడ నివాసం ఉంటున్న వారి పూర్తి వివరాలు తెలుసుకుంటున్నారు. ఆధార్, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు అడిగి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. వివిధ ప్రాంతాల్లో ఇలాంటి తనిఖీలు



మొదటి సారి జరుగుతున్నందున ప్రజలు కాస్త ఆందోళన చెందుతున్నారు.

**అదువులో శాంతి భద్రతలు**

పోలీసు శాఖ, ఇతర అధికారులు, సిట్ బృాఎందాల ఆధ్వర్యం చేపట్టిన చర్యలు కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు అదువులో ఉన్నాయని ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. పోలింగ్ తర్వాత కొన్ని ప్రాంతాల్లో అల్లర్లు జరిగాయని కేంద్ర బలగాల రంగ ప్రవేశంతో పరిస్థితి అదువులోకి వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ప్రశాంతంగా తిరుగుతున్నారని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యి... ఎన్నికల కోడ్ తొలగిపోయే వరకు ఇదే పరిస్థిత కొనసాగించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు మీనా వెల్లడించారు.

# నార్త్ ప్రజల్ని మభ్యపెడుతున్న అమిత్‌షా



● ఉద్దేశపూర్వకంగానే సౌత్‌లో ఫలితాలపై గందరగోళం సృష్టి ● ఏపీలో అత్యధిక సీట్లు ఎలా సాధించబోతున్నారు ● ఈసీ నిజాయితీగా వ్యవహరించడం లేదన్న సజ్జల ● మాచర్ల విషయంలో ఈసీ నిష్పక్షపాతంగా విచారణ చేయడం లేదు ● టీడీపీ రీపోలింగ్ ఎందుకు అడగడం లేదు ● పోస్టల్ బ్యాలెట్లపై నిబంధనలకు విరుద్ధంగా ఈసీ నిర్ణయం ● వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మండిపాటు

అమరావతి : నార్త్ లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు సౌత్ లో ఎక్కువ సీట్లు వస్తాయని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారన్నారని వైసీపీ నేత సజ్జల రామకృాఎష్ణారెడ్డి విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలు కూడా ఇదే ఉద్దేశంతో మాట్లాడి ఉండవచ్చన్నారు. రెండు రోజుల కిందట అమిత్ షా ఏపీలో పదిహేడు లోక్ సభ సీట్ల గెలవబోతున్నట్లుగా ప్రకటించారు. ఈ సంఖ్యపైనే అమిత్ షా స్పందించారు. ఈవీఎంల్లో ఫలితాలు నిక్షిప్తమయ్యాక ఊహగానాలతో లాభమేంటని సజ్జల ప్రశ్నించారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.

మాచర్ల ఘటనలపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని సజ్జల ఆరోపించారు. పోలింగ్ కేంద్రంలోని పిన్నెల్లి వీడియో ఎలా బయటికి వచ్చిందో చెప్పాలన్నారు. టీడీపీ నేతలు ఈవీఎంలు ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయటకు రాలేదని... ఈవీఎంలు ధ్వంసం అయిన అన్నిచోట్ల వీడియోలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మాచర్ల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరగడం లేదన్నారు. బెట్టింగ్ ల కోసం,సోషల్ మీడియా లో ప్రచారం కోసం ప్రయత్నాలు చేయడం లేదన్నారు.

అన్యాయం జరిగింది కాబట్టి రీ పోలింగ్ అడిగామని, టీడీపీ ఎందుకు రీ పోలింగ్ అడగలేదని సజ్జల ప్రశ్నించారు. మా కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ బాబు వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిందన్నారు. బాధితులకు పార్టీ తరవున అండగా నిలుస్తామన్నారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా ఆదుకుంటామన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసేందుకే కేంద్రంలో ఉన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నట్లుందన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ ప్రచారం చేసుకుంటోందని ..కానీ ఉద్యోగులంతా తమ వెనుకే ఉన్నారని సజ్జల అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు లేనిపోని నిబంధనలు అంటగడుతున్నారని సజ్జల మండిపడ్డారు.పోస్టల్ బ్యాలెట్ పై సీఈఓ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు. బీజేపీ తో చంద్రబాబు పొత్తు తర్వాత బాబుకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎస్ ను తప్పించాలనే టార్గెట్ తో రెండు నెలలుగా ప్రయత్నం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. ఉగ్రవాది లాగా సిఎస్ పై దాడి చేస్తున్నారన్నారు.

# జగన్‌పై రాయి దాడి కేసు నిందితుడికి ఊరట

● బెయిల్ ఇచ్చిన విజయవాడ కోర్టు ● సతీష్ అసలు రాయి విసరలేదన్న లాయర్

అమరావతి : సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి మీద రాయిదాడి కేసులో నిందితుడు సతీష్ కు విజయవాడ కోర్టు బెయిల్ ఇచ్చింది. విజయవాడలోని 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిందితుడు సతీష్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో తీర్పు వెలువరించారు. ప్రతి శని, ఆదివారాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంతకం పెట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం నిందితుడు సతీష్ నెల్లూరు జైల్లో ఉన్నారు. పేపర్ వర్క్ పూర్తి చేసిన తర్వాత ఆయనను విడుదల చేసే అవకాశం ఉంది. సతీష్ అసలు రాయి విసరలేదని పోలీసులు ఈ కేసులో అతన్ని ఇరికించారని సతీష్ తరవు లాయర్ వాదనలు వినిపించారు. అయితే సతీష్ కావాలనే ముఖ్యమంత్రి మీద దాడి చేశారంటూ ప్రభుత్వం తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఇక ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి సతీష్ తరవు లాయర్ వాదనలతో ఏకీభవించి బెయిల్ మంజూరు చేశారు .

బస్సు యాత్రలో భాగంగా విజయవాడలోని డాబాకొట్ల సెంటర్ దగ్గర నిర్వహించిన రోడ్ షోలో సీఎం జగన్ పై రాయి దాడి జరిగింది. ఈ దాడిలో సీఎంకు స్వల్పగాయమైంది. ఈ ఘటనలో జగన్ మోహన్ రెడ్డి ఎడమ కంటిరెప్పపై భాగంలో గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే అలర్ట్ కావడంతో పాటు వైద్యులు ఆయనకు బస్సులోనే ప్రాథమిక చికిత్స చేసేశారు.దీనిపై అజిత్ సింగ్ నగర్ పోలీసులు స్థానికుడు సతీష్ కుమార్‌అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.

జగన్ పై రాయి దాడి కేసు రాజకీయంగానూ పెను సంచలనం అయింది. తగిలింది చిన్న గాయమే అయినా నేరుగా హత్యాయత్నం కేసు పెట్టడం.. ఆ హత్యాయత్నం వెనుక టీడీపీ నేతలు ఉన్నారని వైసీపీ నేతలు ఆరోపణలు చేయడంతో విషయం ముదిరి పాకాన పడింది. బొండా ఉమ అనుచరుడు అయిన ఓ టీడీపీ కార్యకర్తను పోలీసులు అదువులోకి తీసుకుని నాలుగైదు రోజులు తమ వద్దే ఉంచుకుని వదిలి పెట్టారు. ఓ రోజు బొండా ఉమను అదువులోకి తీసుకునేందుకు ఆయన కార్యాలయాన్ని చుట్టుముట్టారు. తర్వాత ఏం జరిగిందో కానీ.. పోలీసులు రాజకీయ ప్రమేయంపై పెద్దగా ఆరోపణలు చేయడం లేదు.

నిజానికి ఈ రాయి దాడి కేసులో అనేక అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. ఒక్క రాయి ఇద్దర్ని ఎలా గాయపరుస్తందన్న ప్రశ్నలు వస్తున్నాయి. అసలు రాయి దొరకకపోవడం మరో సంచలనంగా మారింది. గతంలో కోడి కత్తి కేసు తరహాలో . ఈ రాయి దాడి కేసు నిందితు కూడా జైల్లో మగ్గిపోతారేమోనని ఆయన కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. బెయిల్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా పట్టించుకోరా?



● కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను తీసుకొచ్చే ఏర్పాట్లు ఏవీ? ● సిఎస్ జవహర్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ ● మానవ అక్రమ రవాణపై దృష్టి సారించాలని డిమాండ్ ● ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న నకిలీ ఏజెన్సీలు ● ఆంధ్రప్రదేశ్ నుంచే ఏకంగా 150 మందికిపైగా తరలించారనే ప్రచారం

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మానవ అక్రమ రవాణా పై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణపై దృాఎష్టి సారించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి )కి లేఖ రాశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఏపీకి చెందిన వందలాది మంది యువకులు ఉద్యోగాల కోసం కాంబోడియా వెళ్లి అక్కడ చిక్కుకుపోయారని, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగాల పేరుతో నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని, వందల మంది యువతను అక్రమ రవాణా చేశారని వాపోయారు. ఎన్ఐఏ విచారణలో అసలు విషయం బయటపడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంత జరగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని ధ్వజమెత్తారు. కంబోడియాలో చిక్కుకున్న యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను చంద్రబాబు కోరారు.

విదేశాల్లో ఉద్యోగాల ఆశ చూపి ఏపీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ దేశాలకు పెద్ద ఎత్తున మానవ అక్రమ రవాణ జరుగుతోంది. నిరుద్యోగుల నుంచి రూ.లక్షన్నర వరకూ వసూలు చేసి వీరిని కంబోడియాకు అక్రమ రవాణా చేస్తున్నారు. అక్కడి ఏజెంట్‌కు రూ. 80 వేలు, మిగిలినది హ్యూమన్ ట్రాఫికింగ్ మాఫియా తీసుకుంటోంది.

అక్కడ డేటా ఎంట్రీ ఉద్యోగాలు అని చెప్పి ఆన్ లైన్ స్కాంలు చేయాలని వీరికి ట్రైనింగ్ ఇస్తున్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే ఏకంగా 150 మందికి పైగా తరలించారనే ప్రచారం జరుగుతోంది. వివిధ దేశాలకు చెందిన దాదావు 5 వేల మంది యువత వీరి చేతిలో చిక్కుకున్నట్లు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఇటీవల తెలిపారు. ఇక్కడ నుంచి తరలించిన వారితో ఫెడెక్స్, టాస్క్ గేమ్ పేరిట సైబర్ నేరాలు చేయిస్తున్నారు.

**స్కాం చేస్తే 600 డాలర్లు**

కంబోడియాకు వెళ్లిన వారు అక్కడి ఒత్తిళ్లకు లొంగిపోయి స్కాములు చేస్తే 600 డాలర్లు ముట్టచెబుతున్నారు. మాటవినని వారిని చిత్రహింసలు పెడుతున్నారు.

ఏపీలో శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, రాజమండ్ర, అమలాపురం, తుని, పలాస, కలకత్తా నుంచి నిరుద్యోగ యువత వీరి ఉచ్చులో చిక్కుకున్నారు. కంబోడియా మాఫియా నుంచి తప్పించుకుని వచ్చిన వ్యక్తి ఫిర్యాదుతో దీనిపై విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ దర్యాప్తు చేపట్టారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్ బాగోతాన్ని గుర్తించి, మానవ అక్రమ రవాణా కోణాన్ని వెలికి తీశారు. ఆ వెంటనే.. భారత రాయబార కార్యాలయంతో సంప్రదింవులు జరిపి.. కంబోడియా కేటుగాళ్ల చేతుల్లో చిక్కుకున్న బాధితులకు విముక్తి కల్పించారు. సీపీ రవిశంకర్ అయ్యనార్ ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు కంబోడియా బాధితులు విశాఖ చేరుకున్నారు.

# ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడు



దిల్లీ: దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం అని మోదీ పేర్కొన్నారు.

**ఎన్టీఆర్ ఆశయ సాధనకు కలిసి పనిచేద్దాం: మోదీ పోస్ట్‌కు చంద్రబాబు స్పందన**

మోదీ చేసిన పోస్ట్‌కు తెదేపా అధినేత చంద్రబాబు స్పందించారు. ఎన్టీఆర్ ఆశయసాధనకు కలిసి పనిచేద్దామన్నారు. ఎన్టీఆర్ తెర ముందు.. తెర వెనకా ఓ లెజెండే. ఆయన అందించిన నిస్వార్థ ప్రజాసేవ మనందరికీ స్ఫూర్తి. భవిష్యత్తు తరాలకు బాటలు వేసే విధంగా అందరి హృాఎదయాల్లో అది ప్రకాశిస్తోంది అని చంద్రబాబు పేర్కొన్నారు.

# పిన్నెల్లికి ఊరట

## 3 కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు



అమరావతి : వైసీపీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృాఎష్ణారెడ్డికి భారీ ఊరట లభించింది. తనపై నమోదైన హత్యాయత్నం కేసులో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో లభించినట్టుగానే మిగతా మూడు కేసుల్లో కూడా ముందస్తు బెయిల్ దొరికింది. ఆ కేసులో అనుసరించిన షరుతులే ఈ మూడు కేసుల్లో కూడా వర్తిస్తాయని కోర్టు తేల్చి చెప్పింది. పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్‌లో తనపై దాడికి పిన్నెల్లి రామకృాఎష్ణారెడ్డి ప్రోత్సహించారని టీడీపీ పోలింగ్ ఏజెంట్ కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుతో ఆయనపై కేసు నమోదు అయింది. దీంతోపాటు మాచర్లలో జరిగిన వేర్వేరు ఘర్షణల్లో కూడా ఆయన్ని మొదటి ముద్దాయిగా చేరుస్తూ కేసులు రిజిస్టర్ అయ్యాయి. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. మాచర్ల అభ్యర్థిగా ఉన్నందున తాను కౌంటింగ్ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని అందుకే బెయిల్ ఇవ్వాలని... అసలు ఆ కేసులతో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రత్యర్థులు వాదించారు. ఆయన ప్రోత్సాహంతోనే మాచర్లలో ఘర్షణలు జరిగాయిని వాదించారు. ఒకసారి ఆయన బయటకు వస్తే సాక్షులు ప్రభావితం అవుతారని మళ్లీ గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉందని వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో ఇచ్చిన బెయిల్ షరుతుల దీనికి వర్తిస్తాయని పేర్కొంది. అంటే ఆయన మాచర్ల వెళ్లేందుకు అనుమతి లేదు. నర్సరావుపేట దాటి వెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదు.

# సీఎం నినాదాలతో దద్దరిల్లిన ఎన్టీఆర్ ఘాట్



హైదరాబాద్ ... ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యంత్రి, నట విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారవు జయంతి సందర్భంగా తెలుగుదేశం నేతలు, సినీ అభిమానులు, నివళి అర్పిస్తున్నారు. రాష్ట్రానికి, తెలుగు చిత్ర సీమకు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటున్నారు. సంక్షేమ సారథిగా ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. కళామతల్లి ముద్దు బిడ్డగా ఆయన చేసిన పాత్రలు నేటికీ స్ఫూర్తిదాయమంటూ అభిప్రాయపడుతున్నారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు హిందూపురం ఎమ్మెల్యే బాలకృాఎష్ణ. ఆయనతోపాటు సోదరుడు రామకృాఎష్ణ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలకృాఎష్ణ...టీడీపీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు అంటే ఓ వ్యక్తి కాదు శక్తి . సినిమాల్లో రారాజుగా ఉన్నప్పుడే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

అంతకంటే ముందు ఘాట్‌ను జూనియర్ ఎన్టీఆర్ సందర్శించి తాతకు నివాళి అర్పించారు. ఆయనతోపాటు కల్యాణ్ రామ్ కూడా ఉన్నారు. ఆయన రాకను ముందుగానే తెలుసుకున్న అభిమానులు భారీగా ఘాట్‌కు తరలి వచ్చారు. సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. అవేమీ పట్టించుకోని ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ తమ తాత సమాధి వద్ద వుష్పాలు అలంకరించి నివాళి అర్పించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి...అన్న ఎన్టీఆర్. ఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్నగారి సేవలను స్మరించుకుందామన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్...తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృాఎద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారు. సంకల్పం తీసుకుందాం – చంద్రబాబు పిలువునిచ్చారు.ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం...ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందాం.

## లైంగిక దాడికి పాల్పడిన నిందితుడుకి 20 ఏళ్ల జైలు

విశాఖపట్నం: విశాఖలో 2017వ సంవత్సరంలో సంచలనం రేపిన కిడ్నాప్, లైంగిక దాడి కేసులో సంచలన తీర్పు వెలువరించింది. 5 వ తరగతి చదువుతున్న బాలికను కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు గణేష్ కి 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. బాధితురాలుకి 4 లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని జడ్జి తీర్పు చెప్పారు. న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదవ్వగా, దిశ ఎఫెక్ట్‌తో విచారణ వేగవంతంగా జరిగింది. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా వాదించిన స్పెషల్ పోక్సో పీపీ కరణం కృాఎష్ణకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే బాధ్యత ఆర్వోలదే

అమరావతి: పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు.



# కూటమిదే విజయం

● జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ
● టిడిపి సీనియర్ నేత అశోక్ గజపతిరాజుతో భేటీ
● రాష్ట్ర రాజకీయాలు, రాబోవు ఎన్నికల ఫలితాలపై చర్చ

విజయనగరం... ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు ముగియడంతో నేతలు రిలాక్స్ అవుతున్నా రు. కొందరు లాంగ్ టూర్లకు వెళ్తుండగా, మరికొందరు దేవాలయాలు సందర్శిస్తున్నారు. ఈ జాబితాలోకి అనకాపల్లి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఒకరు. తాజాగా విజయనగరం వచ్చిన కొణతాల పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి నేరుగా టీడీపీ సీనియర్ నేత అశోక్గజపతిరాజుతో సమావేశమయ్యారు. ఇరువురు మధ్య దాదావు గంటకుపైగా వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికల ఫలితాల పరిస్థితి వంటి అంశాలపై డీప్గా చర్చించుకున్నారు. భేటీ తర్వాత మీడియాతో మాట్లాడారు కొణతాల రామకృష్ణ. ఈసారి ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు కొణతాల.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏ రకమైన పరిపాలన ఉండాలని కోరుకున్నారో అదే జరుగుతుందన్నారు. త్వరలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు బాధ్యతలు చేపడతారన్నారు. వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉత్తరాంధ్ర కూడా ఒకటన్నారు. విద్య, ఆదాయ వనరులు తక్కువగా ఉన్న ప్రాంతమని, ఇక్కడ అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారన్నారు. 20 ఏళ్ల కిందటి ఒకసారి వెనక్కి వెళ్తే.. కొణతాల కాంగ్రెస్లో ఉండగా, అశోక్ గజపతిరాజు టీడీపీలో ఉన్నారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కొణతాల జనసేన వైపు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనకాపల్లి నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు. ఇటీవల కాలంలో టీడీపీ సీనియర్ నేతలను కలుస్తూ వస్తున్నారట కొణతాల రామకృష్ణ. మరి దీనివెనుక మర్మమేంటని చర్చించుకోవడం ఫ్యాన్ పార్టీ నేతల వంతైంది.

## అనుకూలంగా తీర్పులు ఇవ్వని
# జడ్జీలపై గూండాలను వదులుతారా?

● సీఏఏను ఎవరూ ఆపలేరని ధీమా ● టీఎంసీపై పలు అంశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశ్నల వర్షం ● పశ్చిమబెంగాల్లో ప్రధాని సుడిగాలి ప్రచారం

జాదవ్పూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ( పశ్చిమబెంగాల్లోని జాదవ్పూర్, బారాసత్లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారం సాగించారు. తృణమూల్ కాంగ్రెస్పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలువుతారా? అని ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్ను కోల్కతా హైకోర్టు ఇటీవల తోసివుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు. **న్యాయవ్యవస్థను ఎలా ప్రశ్నిస్తారు ?..** 2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్ధాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు. అవినీతి విషయంలో తాము ఏ మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారన్న విపక్షాల ఆరోపణలను తప్పుబట్టారు. ఆ ఆరోపణలు చేసేవాళ్లు ముందు రాజ్యాంగాన్ని, దేశంలోని చట్టాలని చదవాలని ప్రధాని సూచించారు. ఎవరు జైలుకెళ్లాలన్నది ప్రధాని నిర్ణయిస్తారన్న అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే మార్గంలో భారతదేశం ప్రస్తుతం ప్రయాణిస్తోందని మోదీ అన్నారు. దానికి



పునాదులు తూర్పు భారతదేశంలో ఉన్నాయని తెలిపారు. తూర్పు భారతదేశంలో గడిచిన 10 పదేళ్లలో కేంద్ర ప్రభుచ్వం చేసిన ఖర్చు గడిచిన 60-70 ఏళ్లలో ఎన్నడూ చేయలేదని మోదీ అన్నారు. కాగా.. ఒడిశాలో కూడా ఎన్నికల ప్రచారం వేడెక్కింది. లోక్సభతో పాటు ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీదే ఘనవిజయం అన్నారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా . భద్రక్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అమిత్షా . ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు అమిత్షా . ఒడిశా సీఎం పగ్గాలను ఓ తమిళ వ్యక్తికి కట్టబెట్టేందుకు నవీన్ పట్నాయక్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు అమిత్షా . తాము అధికారం లోకి వస్తే ఒడిశా భూమి పుత్రుడినే సీఎం చేస్తామన్నారు. ఒడిశా ప్రజల ఆత్మాభిమానాన్ని నవీన్ పట్నాయక్ దెబ్బ తీస్తున్నారని విమర్శించారు.

# తెలంగాణలో ఘర్షణలు లేవు

● ఏపీలో ఎన్నికల హింసపై సీఎం రేవంత్ రియాక్షన్ ● ఇదే.. ఏమన్నారంటే.. ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు ● రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా చర్యలు ● పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం ● హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం ● తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ .. ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. మీడియాతో చిట్చాట్గా మాట్లాడారు.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్కు, కళాకారులకు అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీఎం ఏమన్నారంటే..**

ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా రేవంత్ మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ వ్యవహారంలో తన ప్రమేయం లేదన్నారు. కొన్ని వస్తువులు పోయాయన్న ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని.. తన పరిపాలన పూర్తి పారదర్శకమంటూ సీఎం రేవంత్ వివరించారు. అధికారం మారాక జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయమయ్యాయని.. బాధ్యులు ఎవరో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపదని.. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల ఫోన్లు ట్యాప్ చేయవచ్చు.. అంటూ రేవంతడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యల్లేవు, కరెంట్ కోతలు లేవని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరిగినా లోటు లేకుండా సప్లై చేస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. అనుకోని అవాంతరాలతో ఎక్కడైనా తాత్కాలికంగా సరఫరా నిలిస్తే, దాన్ని రిపేర్ చేసే వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ సగటు వినియోగం 100 నుంచి 140కి పెరిగిందన్నారు.

## పాలకుడంటే సేవకుడని
# చాటిచెప్పిన ఎన్టీఆర్



### తెదేపా అధినేత చంద్రబాబు నివాళులు

అమరావతి: దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నివాళులర్పించారు. తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. అన్నగారి సేవలను స్మరించుకుందామని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధి, పాలనా సంస్కరణలకూ బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసి అన్ని వర్గాలకు ఆత్మబంధువు అయ్యారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం ఎన్టీఆర్ తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందాం అని చంద్రబాబు పేర్కొన్నారు.

### తెలుగుజాతి కీర్తి కిరీటం ఎన్టీఆర్: నారా లోకేశ్



తాత ఎన్టీఆర్ తనకు నిత్యస్ఫూర్తి అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తెలుగుజాతి కీర్తి కిరీటం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహా నాయకుడిని స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనే తెలుగుదేశం పార్టీ అజెండా అని లోకేశ్ పేర్కొన్నారు.

# త్వరలో రాజకీయాల్లోకి ఎన్టీఆర్?

● ఏపీలో మళ్లీ వైఎస్సార్ సీపీనే అధికారంలోకి ● జగన్ మోహన్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం ఖాయం ● లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు సీనియర్ ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన సతీమణి, వైఎస్సార్ సీపీ నేత లక్ష్మి పార్వతి కీలక వ్యాఖ్యలు చేసింది. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఆమె పలు వ్యాఖ్యలు చేశారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో అవి చర్చనీయాంశమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో మరిసోరి మంచి పరిపాలననే నడుస్తుందంటూ పరోక్షంగా ఏపీలో మూడోసారి కూడా వైఎస్సార్ సీపీనే అధికారంలోకి రాబోతుందని ఆమె పేర్కొన్నారు. జూన్ 4 తరువాత జగన్ మోహన్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని.. ఏపీలో మళ్లీ మంచిపాలన వస్తుందని ఆమె అన్నారు. వైఎస్ జగన్ కు ఎన్టీఆర్ ఆశీస్సులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలపై తెలుగు రాష్ట్రాల్లో భారీ చర్చ కొనసాగుతోంది. నిజంగా జగన్ కు మద్దతు ఉందా..? ఒకవేళ ఉంటే.. చంద్రబాబుకు ఇవ్వకుండా జగన్ కు ఎందుకు ఇస్తున్నారు..? ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాబోతున్నారా..? ఇలా రకరకాలుగా ఇరు రాష్ట్రాల్లో భారీగా చర్చలు కొనసాగుతున్నాయి. అంతుకుముందు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ లు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

# అగ్గి రాజేస్తోన్న రైతులపై లాఠీ ఛార్జ్ వివాదం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆదిలాబాద్ లో విత్తనాల కోసం వచ్చిన రైతులపై లాఠీఛార్జ్ జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామంటూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ధ్వజమెత్తాయి. రైతులపై లాఠీఛార్జ్ చేయడం అమానుషం అంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా అంటూ నిలదీస్తున్నారు. రుతుపవనాలు ఆరంభం కాకముందే సబ్సిడీ విత్తనాల అమ్మకాలు షురూ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత కొన్నిరోజులుగా రైతులు విత్తన కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. మండుటెండలోనూ గంటల తరబడి క్యూలో నిల్చున్నా పంట విత్తనాలే కాదు జీలుగ, జనుము విత్తనాలు కూడా లభించట్లేదని వాపోతున్నారు. క్యూలో నిలబడలేక వారి స్థానాల్లో పాస్ బుక్కులు ఉంచుతున్న దృశ్యాలు ప్రభుత్వంపై విమర్శలకు తావిస్తున్నాయి. సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహావేశాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో మంగళవారం ఆదిలాబాద్ లో విత్తనాల కోసం రైతులు పోటెత్తారు. కట్టడి చేసేందుకు పోలీసులు ఒకరిద్దరిపై లాఠీ ఉపయోగించారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులపై లాఠీ ఛార్జ్ జరిపారంటూ ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని బీఆర్ఎస్ వర్గాలు మండిపడుతున్నాయి.

**కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి -కేటీఆర్**

రైతన్నలపై లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ చేయటం అత్యంత దారుణం.. దాడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు.. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి సూచన. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలి అని కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు.

**కాంగ్రెస్ తెచ్చిన మార్పు లాఠీఛార్జేనా? - నిరంజన్ రెడ్డి**

ఆదిలాబాద్ లో పత్తి విత్తనాల కోసం వచ్చిన రైతులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని ఖండిస్తున్నానని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాలన గాలికి వదిలేసి మంత్రులు, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రులు ఇతర రాష్ట్రాల ప్రచారానికి వెళ్తారా .. ఇదెక్కడి అమానుషం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పత్తి విత్తనాలే కాదు.. ఎరువు కింద ఉపయోగించే జీలుగ విత్తనాల కోసం కూడా రైతులు ఆందోళనలు చేయాల్సి రావడం దురదృష్టకరం. జీలుగ విత్తనాలకే దిక్కులేదు.. ఇక అసలు విత్తనాలు ఇస్తారన్న నమ్మకం రైతులలో ఎలా కలిగిస్తారు? అంటూ ప్రశ్నించారు. రైతులకు విత్తనాలు ఇవ్వలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం కారణంగా మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ వచ్చి రాష్ట్రంలో పాతరోజులు మళ్లీ తెచ్చింది.. విత్తనాలు, ఎరువుల కోసం ఈ మధ్యకాలంలో మళ్లీ క్యూ లైన్లు కనిపిస్తున్నాయి.. తాజాగా లాఠీఛార్జీలు మొదలయ్యాయి. కాంగ్రెస్ తెచ్చిన మార్పు లాఠీఛార్జేనా? అని నిరంజన్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతుల పాలిట భస్మాసుర హస్తం కాంగ్రెస్....! -బీజేపీ**

ఆదిలాబాద్ ఘటనపై బీజేపీ తెలంగాణ ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పై మాటల దాడి చేసింది. రైతులపాలిట కాంగ్రెస్ భస్మాసుర హస్తం అని ఆరోపించింది. రైతులకు విత్తనాలు అందించలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై అధికార మదంతో లాఠీ చార్జ్ చేయించడం సిగ్గుచేటు.



ప్రజా పాలన అంటూ వెర్రి ప్రకటనలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు నెలల్లోనే అసలు రంగు చూపెడుతుంది. నిన్న బీఆర్ఎస్ అయినా... నేడు కాంగ్రెస్ అయినా ఒకటే విధానం, ఆకలితీర్చే రైతును అడుగడుగునా అవమానించడమేనా? వాళ్లు సంకెళ్లు వేస్తే... వీళ్లు లాఠీలతో కొట్టారు అని బీజేపీ ట్వీట్ చేసింది.

**రైతులపై లాఠీ చార్జ్ జరపలేదు - ఆదిలాబాద్ ఎస్పీ**

ఆదిలాబాద్ లో పత్తి విత్తనాల కొనుగోలు కోసం దుకాణాల వద్దకు వచ్చిన రైతులను పోలీసులు అడ్డుకున్నారని, చెదరగొట్టారన్నది అవాస్తవం అని ఆదిలాబాద్ ఎస్పీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు.

రైతుల బాగు కోసం ఎటువంటి అపాయం జరగకుండా, వారి క్షేమం కోసం సదుద్దేశంతో రైతులందరినీ ఒక క్రమబద్ధీకరణతో వరుస క్రమంలో ఏర్పాటు చేయడం కోసం పోలీసు సిబ్బంది బందోబస్తు విధులను నిర్వర్తిస్తుంటారని గ్రహించాలన్నారు. ఎటువంటి ఆందోళనకర పరిస్థితులు ఆదిలాబాద్ లో ఏర్పడలేదన్నారు. రైతులతో పోలీసులకు తీవ్ర వాగ్వాదం, తోపులాట అనేది జరగలేదని స్పష్టం చేశారు. పోలీసులు ఒక్క రైతుపై కూడా లాఠీచార్జ్ చేయడం అనేది జరగలేదన్నారు. అవాస్తమైన వార్తలను, ట్రోలింగ్ లను ప్రచురించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ ఎస్పీ హెచ్చరించారు.

## కవితను తప్పించేందుకే...
# బీఎల్ సంతోష్ను కేసీఆర్ అరెస్ట్ చేయాలనుకున్నారు

● ఢిల్లీ మద్యం కేసులో బేరసారాలకు కేసీఆర్ ప్రయత్నించారన్న రాధాకిషన్ రావు ● నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో బీజేపీ సంప్రదింపులు జరిపిందనేది అవాస్తవమని వెల్లడి ● పైలట్ రోహిత్ రెడ్డితో మాత్రమే సంప్రదింపులు జరిపిందన్న రాధాకిషన్ రావు ● కానీ కేసీఆర్ ప్లాన్ వర్కవుట్ కాలేదన్న రాధాకిషన్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీ మద్యం కేసు నుంచి తన కూతురు కవితను తప్పించేందుకు నాటి తెలంగాణ సీఎం కేసీఆర్... బీజేపీ నేత బీఎల్ సంతోష్ను అరెస్ట్ చేయాలనుకున్నారని ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఆయన ఆరు పేజీల వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడించారు. కేసీఆర్ వేసిన ప్లాన్... పోలీసుల వైఫల్యంతో ఫెయిలైనట్లు చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బీఆర్ఎస్కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలతో బీజేపీ సంప్రదింపులు జరిపిందని చాలామంది అనుకుంటారని... కానీ వాస్తవానికి పైలట్ రోహిత్ రెడ్డితో మాత్రమే బీజేపీ సంప్రదింపులు జరిపిందని తెలిపారు. ఈ విషయం కేసీఆర్కు తెలియడంతో వేర్వేరు సామాజికవర్గాలకు చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్యేలను ఇందులో భాగం చేయాలని ఆదేశించినట్లు రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. దుబ్బాక, హుజూరాబాద్లలో గెలిచి ఊపుమీదున్న బీజేపీని మునుగోడులో ఓడించాలని కేసీఆర్ అనుకున్నారని అదే సమయంలో పైలట్ రోహిత్ రెడ్డి బీజేపీతో టచ్లోకి వెళ్లడంతో కేసీఆర్ బీజేపీ నేతల ఫోన్లను ట్యాప్ చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో బీజేపీ నేతలకు ఉచ్చు బిగించాలని కేసీఆర్ చూశారన్నారు. ఈ కేసులో బీఎల్ సంతోష్ను అరెస్ట్ చేసి కవితను లిక్కర్ స్కాం నుంచి తప్పించేందుకు కేంద్రంతో బేరసారాలు ఆడాలనేది కేసీఆర్ ప్లాన్గా తెలిపారు. ఈ కేసుకు సంబంధించి కీలక వ్యక్తిని అరెస్ట్ చేయడానికి కేరళలోని మాతా అమృతానందమయి ఇనిస్టిట్యూట్కు వెళ్లారని... అప్పుడు అతను తప్పించుకున్నారన్నారు. దీంతో అతనిని అరెస్ట్ చేసేందుకు అధికారులను చార్టర్డ్ విమానంలో కేరళకు పంపించారని తెలిపారు. అయినా కేసీఆర్ ప్లాన్ వర్కవుట్ కాలేదన్నారు. అంతలోనే న్యాయస్థానం ఈ కేసును సిట్ నుంచి బదిలీ చేసి సీబీఐకి అప్పగించిందన్నారు. తాను అనుకున్న విధంగా జరగకపోవడంతో కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తన వాంగ్మూలంలో రాధాకిషన్ రావు వివరించారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్ రావును గత ప్రభుత్వ పెద్దలు కావాలనే ఇంటెలిజెన్స్ చీఫ్గా (ఓఎస్డీ) నియమించినట్టు రాధాకిషన్ రావు వెల్లడించారు.

## మేనేజ్మెంట్ సీట్లు తగ్గించి
# మెరిట్ విద్యార్థులకు కేటాయించాలి



### బీజేవైఎం రాష్ట్ర కమిటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ఇంజనీరింగ్ సీట్లలో మేనేజ్మెంట్ కోట్ల సీట్లను తగ్గించి మెరిట్ విద్యార్థులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం శాఖ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థుల యొక్క సీట్ల భర్తీ విషయంపై ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని మరియు డొనేషన్ల పేరు మీద విద్యార్థుల యొక్క తల్లిదండ్రులపై అధిక భారం మోవుతూ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న కళాశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాపార సంస్థలుగా మారాయని ఇంజనీరింగ్ విద్యార్థుల యొక్క సీట్ల విషయంలో కళాశాలల యాజమాన్యాలు స్పాట్ అడ్మిషన్ జరిపే విషయంలో మరియు విద్యార్థులు స్లైడింగ్ పద్ధతిలో గ్రూపులు మార్చుకునే విషయంలో పారదర్శకంగా జరిగేటట్టు చూడాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ గారిని కోరడం జరిగింది దీనితోపాటుగా అధిక ఫీజులతో విచ్చలవిడిగా విద్యా పేరుమీద వ్యాపారం చేస్తున్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి వాటిని నియంత్రించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కఠిన చర్యలు తీసుకోవాలని దీని ద్వారా పేద విద్యార్థులకు న్యాయం జరిగేటట్టు చూడాలని కోరారు.

దీంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్నటువంటి తెలంగాణ విశ్వవిద్యాలయాల బీసీల నియామకం న్యాయబద్ధంగా అర్హత కలిగిన వారికి ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది వీసి ల నియామకంపై సరియైన నియమ నిబంధనలు పాటించకపోతే బీజేవైఎం రాష్ట్ర శాఖ తరవున అన్ని విశ్వవిద్యాలయాలతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. కాబట్టి ఎటువంటి ఆరోపణలు లేకుండా వీసీ లా నియామకం జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

అనేక హామీలు ఇచ్చి మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల మరియు విద్య వ్యవస్థ పట్ల అలసత్వం వహించకుండా తెలంగాణ పేద విద్యార్థులపై చిత్తశుద్ధితో వ్యవహరించాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది. లేనిపక్షంలో విద్యార్థుల తరవున యువ మోర్చా తెలంగాణలో ముఖ్యమంత్రిని మరియు మీ మంత్రులను రోడ్లపై అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్ ఇంచార్జ్ ఉపాధ్యక్షులు నామాని మహేష్,యోగి,సంతోష్, సందీప్,చిత్తరంజన్, తరుణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, ట్రైనింగ్ సెల్ ఇంచార్జ్ సుధీంద్ర శర్మ మరియు అరవింద్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

29 మే 1953న న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నార్గే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారడం హర్షదాయకం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848.86 మీటర్ల (29,031.7 అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమ

## ప్రతికూలతల్ని జయిస్తున్న ఎవరెస్ట్ పర్వతారోహకులు

తా' అని, అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830 – 43 మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు, ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణ లో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ల ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉంటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉన్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్ట్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్ట్ను అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు.

పర్వతారోహ ణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయా న్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహిం చుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతకు అవగాహన కల్పించి ప్రోత్సహిద్దాం.

## జ్యోతిష్యం అబద్ధం , మోసం , బూటకం

ప్రజలయొక్క అమాయకత్వాన్ని , జ్ఞానాన్ని ఆసరా చేసుకుని కొంతమంది జ్యోతిష్యంపేరుతో , జాతకాలపేరుతొ , మీభవిష్యత్తు చెపుతామంటూ రకరకాలుగా మోసంచేస్తున్నారు . జ్యోతిష్యం నిజమని ప్రపంచములో ఇంతవరకు ఋజువుకాలేదు.నిన్న జరిగిన ప్రపంచ ఐపియల్ క్రికెట్ పోటీలో హైదరబాద్ సన్ రైజర్స్ గెలుస్తుందని ఒక ప్రముఖమైన జ్యోతిష్కుడు వేణుస్వామి తన యుట్యూబ్ చానల్ లో తెగ ప్రచారం చేసుకున్నాడు.అయితే ఎస్ఆర్హెచ్ వాళ్ళు అతితక్కువ స్కోర్ అనగా 113 కి అందరు అవుట్ అయ్యారు .పలితంగా కలకత్తా జట్టు విజయం సాధించింది.ఇదే వేణుస్వామి తెలంగాణపై ఎన్నికలల్లో కెసిఆర్ ముడోసారి ముఖ్యమంత్రి అవుతాడని బల్లగుద్దిచెప్పాడు. కెసిఆర్ ఓడిపొయాడు.ఈయనేకాదు చాలామంది జ్యోతిష్కులు కెసిఆర్ ముడోసారి ముఖ్యమంత్రి అవుతాదని చేప్పారు .వారందరి జ్యోతిష్యాలు అబద్ధమని రుజువయ్యాయి.అందుకె జ్యోతిష్యాన్ని నమ్మిమోసపొవద్దని హేతువాదసంఘం విజ్ఞప్తి చేస్తుంది. అంతేకాదు మొన్నజరిగిన ఏపీ ఎన్నికలల్లో ఏపార్టీకి ఎన్నిసీట్లు వస్తాయో ఖచ్చితముగా రేపు ఒకటవతేదీలోపుగా చెప్పగలిగిన జ్యోతిష్కున్ని విజయవాడ ప్రెస్ క్లబ్ నందు ఆరవ తెదీనాడు సన్మానం చేస్తామని జ్యోతిష్కులకు తెలియచెస్తున్నాము.
అడ్రస్ ..నార్నెవెంకటసుబ్బయ్య, రాష్ట్ర హేతువాద సంఘాధ్యక్షుడు ,సమతానగర్ , పదవ లైన్ , ఒంగోలు.. 2 .జ్యోతిష్కులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.
9290617819

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఇకనైనా యుద్ధం ఆపండి

- ఇజ్రాయిల్ చేసిన వైమానికదాడిలో పిట్టల్లా రాలిపోతున్న జనం
- దాదాపు 36,000 మంది పాలస్తీనియన్లను చంపిన ఇజ్రాయిల్
- నిర్వాసితులైన ప్రజలకు ఆశ్రయం కల్పిస్తున్న ఉత్తర గాజా
- రఫా గవర్నట్లో సైనిక దాడిని తక్షణమే అపాలన్న కోర్టు
- ఘటనపై ఇజ్రాయిల్ ప్రధాని మొసలి కన్నీరు

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

ఈ ఆదివారం నాడు దక్షిణ గాజాలోని రఫాలో స్థానభ్రంశం చెందిన వారి శిబిరమైన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంపై ఇజ్రాయిల్ చేసిన వైమానికదాడిలో అభమూ శుభమూ ఎరుగని పిల్లలు, అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం చాలా దిగ్భ్రాంతికరమైన సంఘటన. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఈ ప్రాంతం ఉత్తర గాజా నుండి నిర్వాసితులైన ప్రజలకు ఆశ్రయం కల్పిస్తుంది. రఫా లోని ఆశ్రయాలలో ఉన్న మహిళలు పిల్లలపై దాడి చేయడం ఒక క్రూరమైన దారుణం. శిబిరంలో ఫోటోలు చాలా భయంకరంగా ఉన్నాయి. గాజాలో సురక్షితమైన స్థలం లేదని ఈ ఘటన మరోసారి నొక్కి చెప్పింది. శుక్రవారం నాడే అంతర్జాతీయ న్యాయస్థానం కొత్త తాత్కాలిక చర్యలను జారీ చేసింది. హేగ్లోని కోర్టు రఫా గవర్నట్లో సైనిక దాడిని తక్షణమే అపాలని జెనోసైడ్ కన్వెన్షన్ ప్రకారం తన బాధ్యతలకు కట్టుబడి ఉండాలని తెలిపింది. ఇది ఇజ్రాయెల్ను దక్షిణ గాజాలోని రఫాలో సైనిక కార్యకలాపాలను తక్షణమే ముగించాలని అత్యవసర సహాయ డెలివరీల కోసం ప్రభుత్వ సరిహద్దును తెరవాలని తెలిపిన తరువాత ఈ దాడి జరిగింది. పాలస్తీనా ప్రజలకు ఈ ప్రాంతం సురక్షితమైన ప్రాంతంగా స్వయానా ఇజ్రాయిల్ తెలపడం గమనార్హం. ఈ దాడిని ప్రపంచంలోని అన్ని దేశాలు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ ఘటనపై ఇజ్రాయిల్ ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఇజ్రాయిల్ చెప్పిందికటి చేస్తుందొకటి అనే విషయం మరోసారి బయటపడింది. ఇజ్రాయెల్ ఉపయోగించే యుద్ధ పద్ధతులలో మార్పు ఏమీ కనిపించడం లేదు. ఇందులో పాలస్తీనా తప్పుకూడా ఉంది. మే 26న పాలస్తీనా సాయుధ గ్రూపులు ఇజ్రాయెల్లోని టెల్ అవీవ్ వైపు పెద్ద ఎత్తున రాకెట్లను ప్రయోగించాడం కూడా తప్పే ! ఇందులో అనేక మంది వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. కొన్ని గంటల తరువాత ఇజ్రాయెల్ విమానం నుండి ఆయుధాలు రఫాలోని అల్ హషాష్ ప్రాంతంలోని శిబిరాన్ని తాకాయి. మంటలు చెలరేగి అనేక పేలుళ్లు సంభవించాయి. ఇప్పటికే ఇజ్రాయెల్ సైనిక దాడులలో రోజు దాదాపు 36,000 మంది పాలస్తీనియన్లను చంపింది. బాంబు దాడి చేసిన ఎన్క్లేవ్లో విస్తృతమైన విధ్వంసం మరియు కరువు ఏర్పడింది. రఫా నివాసితుల కోసం ఇజ్రాయెల్ యొక్క తరలింపు ఆదేశాలు 8,00,000 కంటే ఎక్కువ మంది ప్రజలు అల్ మావాసి తీర ప్రాంతం వంటి ప్రదేశాలకు పారిపోయేలా చేసింది. వారికి వసతి కల్పించడానికి ప్రాథమిక అవసరాలు, సేవలు లేవు. హింస యొక్క ఘోరమైన ముప్పుతో పాటు గాజా ప్రజలకు కరువు ఇప్పటికీ రోజువారీ ప్రమాదం అని మానవతావాదులు నొక్కి చెప్పారు.

**యుయన్ ఆందోళన:** యుయన్ మానవ హక్కుల మండలిచే నియమించబడిన , ప్రత్యేక రిపోర్టర్లు నిర్దిష్ట నేపథ్య లేదా దేశ పరిస్థితులను పర్యవేక్షించడానికి నివేదించడానికి తప్పనిసరి. వారు యుయన్ సిబ్బంది కాదు. వారు జీతం తీసుకోకుండా వ్యక్తిగత హెూదాలో సేవ చేస్తారు. రఫాలో దాడి తరువాత గ్రౌండ్లో ఉన్న మా సహెూద్యోగులతో కమ్యూనికేషన్ లేదు. మేము వారి స్థానాన్ని నిర్ధారించలేకపోయాము. వారి శ్రేయస్సుతో పాటు ఆ ప్రాంతంలో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులందరి శ్రేయస్సు గురించి చాలా ఆందోళన చెందుతున్నామని యుయన్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.



**కాల్పుల విరమణ అవసరం:** పాలస్తీనా సాయుధ సమూహాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ అంతర్లీనంగా విచక్షణారహితంగా ఉన్న రాకెట్ల కాల్పులను ఆపాలి. బేషరతుగా బందీలందరినీ ఒకేసారి విడుదల చేయాలి. ఇజ్రాయెల్ పౌరులను రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. వారికి అవసరమైన మానవతా సహాయాన్ని పొందేలా చూడాలి. ఇజ్రాయెల్ చర్యలను ఇప్పుడు ఆపడానికి ప్రపంచవ్యాప్త చర్యలు అవసరం. అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశించినట్లుగా రఫా గవర్నరేట్లో సైనిక దాడిని నిలిపివేయాలి. ఈ ఘటనపై క్షుణ్ణంగా పారదర్శకంగా విచారణ జరపాలి. తప్పుకు బాధ్యులను పరిగణనలోకి తీసుకోవాలి. పౌరులకు మెరుగైన రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి. పౌరులను రక్షించే ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలకు కాల్పుల విరమణను అమలు చేయాలి. అందరూ కట్టుబడి ఉండే యుద్ధ నియమాలకు గౌరవం ఇవ్వాలి.

**మానవతాసాయం అవసరం:** మే 1 మరియు 23 మధ్య 31 సహాయ మిషన్ల యాక్సెస్ నిరాకరించబడ్డాయి. 40 విస్తృతమైన జాప్యాలు, సహాయక సిబ్బందిని నిర్బంధించాయి అని ఒసిహెచ్ఎ వర్గాలు చెప్పడం అందరకీ తెలిసిన విషయమే. ఇప్పటికైన ఆహారం మానవతా సామాగ్రి భారీ పరిమాణంలో గాజాలోకి ప్రవేశించడం ప్రారంభించకపోతే ఆకలి వ్యాపిస్తుంది. ఈజిప్ట నుండి కెరెమ్ షాలోమ్లోకి ప్రవేశించే మానవతా సామాగ్రిని అవసరమైన వారికి సురక్షితంగా పికప్ మరియు డెలివరీ చేయడానికి ఇజ్రాయెల్ అధికారులు తప్పనిసరిగా సహకరించాలి. మానవతా దృక్పథంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి.

# సిఎం పదవికీ రిజర్వేషన్ కల్పించాలి

- కేవలం 14 శాతం మాత్రమే ఉన్న కులాలకు పిఎం పదవి
- ఇంతకాలం తెలుగురాష్ట్రాలను ఏలిన కులాలను పక్కన పెట్టాలి
- తద్వారానే నిజమైన సమన్యాయం జరుగుతుంది
- రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ సముచిత మార్గం
- లేకుంటే 80 శాతం ఉన్న బీసీ, యస్.సి, యస్.టి కులాలకు రాజ్యాధికారం దక్కదు

**కైలసాని శివప్రసాద్**
**9440203999**

భారతదేశంలోని 28 రాష్ట్రాలు,8 కేంద్రపాలిత ప్రాంతాల పరిదిలో ఉన్న ముఖ్యమంత్రి పదవులకు రొటేషన్ పద్దతిలో రిజర్వేషన్ కల్పించవలసిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితులలో స్పష్టంగా కనిపిస్తుంది.దేశంలోని అత్యదిక రాష్ట్రాలను దశాబ్దాల తరబడి కొన్ని సామాజిక వర్గాల వారే ముఖ్యమంత్రులుగా పరిపాలిస్తున్నారు. వారంతా అగ్రవర్ణాల వారే అగ్రవర్ణాల వారే అత్యధికంగా ఉండడం గమనార్హం. పర్యవసానంగా ఇప్పటికే ఆర్థికంగా రాజకీయంగా, సామాజిక పరంగా బలీయమైన స్థానంలో ఉన్న అదే సామాజిక వర్గాల వారు మరింతగా బలపడుతున్నారు. బీసీ, యస్.సి, యస్.టి కులాలకు చెందిన ప్రజల బ్రతుకులు మాత్రం నానాటికీ దిగజారిపోతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం లభించి 77 సంవత్సరాలు గడిచింది. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయ్యింది. అయినా ఇంకా దేశంలోని బీసీ, యస్.సి. యస్.టి కులాలకు చెందిన 90 శాతం కు పైగా ప్రజలు ప్రభుత్వాలు ఇచ్చే రేషన్ బియ్యంపై ఆధారపడి బతుకుతున్నారు. ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలకు చేయి చాస్తున్నారు. నాణ్యమైన విద్య, వైద్యం పొందేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. నివాసం ఉండేందుకు సొంత ఇళ్ళు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కొరకు కుటుంబ సభ్యులను, అయిన వారినందరనీ వదలి సుదూర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలస పోతున్నారు. దేశ జనాభాలో 80 శాతం పైగా ఉన్న బీసీ, యస్.సి, యస్.టి కులాలకు ఇప్పటి వరకు పరిపూర్ణ రాజ్యాధికారం లభించకపోవడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. దేశంలోని ప్రతి రాష్ట్రంలో రాజ్యాధికారానికి కేంద్ర బిందువుగా భావించే ముఖ్యమంత్రి పదవి అన్ని రాజకీయ పార్టీలలో కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమవుతూ ఉంది. దీనికి ప్రాంతీయ పార్టీలతో పాటూ బిజెపి, కాంగ్రెస్ పార్టీల లాంటి జాతీయ పార్టీలూ మినహాయింపు కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన 1956 నుండి నేటి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రము మరియు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాలలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రులుగా భాధ్యతలు నిర్వర్తించిన వారి వివరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే సామాన్యమానవునికి సైతం ఈ విషయం స్పష్టంగా అర్ధమవుతుంది. 1956 నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొమ్మిది మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు 34 సంవత్సరాల 262 రోజులు, ముగ్గురు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు 20 సంవత్సరాల 118 రోజులు, ఇద్దరు దళిత సామాజిక వర్గానికి చెందిన వారు 3 సంవత్సరాల 96 రోజులు, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఒకరు 1 సంవత్సరం 72 రోజులు, వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒకరు 4 సంవత్సరాల 86 రోజులు, వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఒకరు 1 సంవత్సరము 83 రోజులు మరియు తెలంగాణా రాష్ట్రానికి వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒకరు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రులుగా భాధ్యతలు నిర్వర్తించారు.తెలంగాణా రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా భాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఇటీవలే రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగినందువల్ల తెలంగాణాకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తే ఈ అయిదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా భాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఉంది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఇటీవల ఎన్నికలు జరిగినందువలన వాటి పలితాలు జూన్ నాలుగు న వెలువడనున్నాయి. ప్రస్తుత పరిస్తితులలో ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో తిరిగి మళ్ళీ రెడ్డి లేదా కమ్మ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తే ముఖ్యమంత్రిగా ఎన్నికవుతారు. 80 శాతం పైగా ఉన్న బీసీ,యస్.సి,యస్.టి కులాలకు చెందిన బహుజనులను కాదని కేవలం 14 శాతం మాత్రమే ఉన్న రెడ్డి,కమ్మ,వెలమ సామాజిక వర్గాల వారు గత 68 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలను పరిపాలిస్తున్నారు. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాలు భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు రాష్ట్రం రెడ్డి, కమ్మ సామాజిక వర్గ నాయకుల గుప్పిట్లోకి వెళ్ళింది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పట్టు కొమ్మలైన శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా లలో రెడ్డి, కమ్మ సామాజిక వర్గాల ప్రాబల్యం అధికమైపోయింది. పర్యవసానంగా రాష్ట్రంలో ఆ రెండు సామాజిక వర్గాల వారు ఆడిందే ఆట పాడిందే పాట. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రెండు సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ స్థాపించి ఆ పార్టీని నడపాలంటే చాలా గుండె ధైర్యం కావాలి. 2009 లో కుల బలం, అభిమానుల బలం అత్యధికంగా కలిగిన మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన విషయం మనకు అందరికీ తెలిసిందే.పార్టీ స్థాపించిన నాటి నుంచి కాంగ్రెస్ లో విలీనం చేసినంత వరకు వివిధ రకాల దుష్ప్రచారాలతో చిరంజీవిని రాష్ట్రంలోని కొన్ని సామాజిక వర్గాలకు చెందిన మీడియా సంస్థలు ఏ విధంగా వేదించింది రెండు తెలుగు రాష్ట్రాలకు స్పష్టంగా తెలుసు. రాష్ట్రంలో ఆ రెండు సామాజికవర్గాలను కాదని ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీతో మనుగడ సాదించడానికి గుండె ధైర్యంతో పాటూ అర్ధ, అంగబలాలు అధికంగా అవసరమనేదానికి ఈ పరిణామమే ఉదాహరణ.ఈ విధమైన ఆధిపత్య రాజకీయాలు రాజ్యమేలుతున్నపుడు బహుజన బిడ్డలకు ఎలా న్యాయం జరుగుతుంది ? వారి బ్రతుకులు ఎలా బాగుపడతాయి ? రాజ్యాంగ స్పూర్తి ఎలా నెరవేరుతుంది ? ఇటువంటి పరిస్థితులు రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశంలోని అనేక రాష్ట్రాలలో ఉన్నాయి.కుల అసమానతలు తొలగి , పేదరిక నిర్మూలన జరిగి




దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం, సామాజిక న్యాయం జరిగినప్పుడే కదా రాజ్యాంగ స్పూర్తి నెరవేరేది. ప్రస్తుత పరిస్తుతులలో రాజ్యాంగ స్పూర్తి నెరవేరాలంటే కచ్చితంగా బీసీ,యస్సి,యస్.టి లాంటి బహుజనులకు రొటేషన్ పద్దతులలో అధికారికంగా చట్టబద్దతతో ముఖ్యమంత్రి పదవిని రిజర్వేషన్ ద్వారా కల్పించవలసిన ఆవశ్యకత అధికంగా ఉంది. భారత దేశ రాజ్యాంగంలో ముఖ్యమంత్రి పదవికి రిజర్వేషన్ల అంశం ఎక్కడా పొందుపరచలేదు. కానీ రాజ్యాంగం మహానుభావులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆద్వర్యంలో ప్రజల కొరకు రూపొందించబడినదే. అదేసమయంలో రాజ్యాంగంలోని 368 అదీకరణలో రాజ్యాంగ సవరణలు చేసుకునే వేసలుబాటు స్పష్టంగా పొందుపరచి ఉన్నారు. అందుకు అనుగుణంగానే భారత రాజ్యాంగంలో ఇప్పటి వరకు 128 సవరణలు జరిగాయి. 128 రాజ్యాంగ సవరణ ద్వారానే ఇటీవల మహిళా బిల్లు ఉభయ సభల్లో ఆమోదింపబడింది. ఇదే మహిళా బిల్లు స్పూర్తి తో మరియు వార్డు, గ్రామ పంచాయితీ,మున్సిపాలిటీ,మండల పరిషత్, జిల్లా పరిషత్తు లకు ఉన్న రిజర్వేషన్లను ప్రామాణికంకా తీసుకుని దేశంలోని ముఖ్యమంత్రి పదవులను ఓసి, బీసీ, యస్.సి, యస్.టి మరియు మహిళలకు రొటేషన్ పద్దతులలో రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని రూపొందించేందుకు దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఏక తాటి పై నిలబడినప్పుడే ఆ పార్టీలకు నిజంగా బహుజనులపై ప్రేమ ఉన్నట్లుగా భావింపవచ్చు. అలా కాకుండా బీసీ లకు, దళితులకు అనదికారికంగా చట్ట బద్దత లేకుండా దేశంలోని అన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రి పదవులు కేటాయించినా బహుజనులకు ఏమాత్రం ఉపయోగం ఉండదు.వారు కేవలం ఉత్సవ విగ్రహాలుగా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొనే అవకాశమే ఉంటుంది. పాలనా రిమోట్ మాత్రం వేరే వారి చేతిలో ఉండే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ వెనుకబడిన తరగతులకు చెందిన వారు. అయినా వెనుకబడిన తరగతులకు చెందిన అనేక అంశాలు కేంద్రంలో దశాబ్దాల తరబడి ఆటకెక్కి ఉన్నాయి.బీసీ జనాభా లెక్కించడం, బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించడం, కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ కేటాయించడం వంటివి వాటిలో ప్రధానమైనవి. నరేంద్ర మోడీ అత్యంత శక్తివంతమైన ప్రధాని అనడంలో ఎటువంటి సంశయం లేదు. కానీ కొన్ని ముఖ్య విధానపరనమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు నరేంద్ర మోడీకి కూడా ఆర్.యస్.యస్ అనుమతి అవసరం అనే వార్తలు బలంగా ఉన్నాయి. అదేవిధంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు బహుజనులకు ఇచ్చే తాయిలాల వలన వారికి తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలుగుతుంది.ఈ తాయిలాల వలన బహుజనుల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగవు అనేది నిర్వివాదాంశం. బహుజనులకు ముఖ్యమంత్రి పదవి లభించే విధంగా చట్టం తీసుకుని వచ్చి ఓసీలతో పాటూ బీసీ, యస్.సి, యస్.టి. మరియు మహిళలకు పరిపూర్ణ రాజ్యాధికారం కల్పించినప్పుడే వారి జీవన ప్రమాణాలు పెరిగి తద్వారా రాజ్యాంగం ప్రకారం దేశంలో సమన్యాయం, సామాజిక న్యాయం కల్పించినట్లు అవుతుంది.

# తెలుగు వెలుగులను ప్రపంచ దశదిశల విస్తరణ

- మహెూన్నత తెలుగుతేజం ఎన్టీఆర్ దివ్యస్మృతికి నివాళి
- నా ఫోటోను పెట్టుకొని ప్రచారం చేయండి.
- ప్రజలు ఓట్లేస్తారన్న ధీమా ఆయనది
- అతిసామాన్యులకు టిక్కెట్లు ఇచ్చిన నేపథ్యం
- బీసీల సమగ్ర అభివృద్ధికి ఒక విధానాన్ని తొలిసారిగా అమలు ఘనత ఎన్టీఆర్దే!



**సి. రామచంద్రయ్య**
**శాసనమండలి సభ్యులు**
**ఆంధ్రప్రదేశ్ శాసనమండలి**

చేశాక 8 నెలల వ్యవధిలో వచ్చిన నాటి శాసనసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల్ని ఎంపిక చేసిన సందర్భంలో ఎన్టీఆర్ వారికి "మీరెవరూ ఈ ఎన్నికలలో పరిమితిని మీరి డబ్బు ఖర్చు చేయొద్దు" అని స్పష్టం చేశారు. ఇప్పటి మాదిరిగా ఎన్నికలలో ఏదోఒక రకంగా తన అభ్యర్థులు గెలిచి రావాలని పార్టీలు కోరుకుంటున్న విధంగా ఆయన ఆనాడు కోరుకోలేదు. అప్పటికే.. కాంగ్రెస్ పార్టీలో కోట్లు ఖర్చు పెట్టగల ఆసాములు బరిలో ఉన్నారు. వారిమీద అతిసామాన్యుల్ని పోటికి నిలిపి "బ్రదర్.. నా ఫోటోను పెట్టుకొని ప్రచారం చేయండి. ప్రజలు ఓట్లేస్తారు" అంటూ ప్రజల పట్ల తనకున్న అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించారు. కొన్ని నియోజకవర్గాలలో అతిసామాన్యులకు టిక్కెట్లు ఇచ్చిన నేపథ్యంలో అటువంటి వారికి ఎన్నికల ఖర్చు నిమిత్తం ఎన్టీఆర్ ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు పార్టీ ఫండ్గా అందించారు. ఆ మొత్తాన్ని కూడా ఆయన జోలెపట్టి ప్రజల నుంచి విరాళాల రూపంలో సేకరించారు. భారతదేశ రాజకీయాలలో డబ్బు ప్రభావం ఉండరాదని భావించి అందుకు అనుగుణంగా పార్టీని నడిపిన వారిలో ఒకరు ఎన్టీఆర్ కాగా రెండోవారు కాన్షీరామ్. డబ్బు మూటలతో తన వద్దకు వచ్చే వారిని ఎన్టీఆర్ ఏనాడూ ప్రోత్సహించలేదు. వారిని ఆమడ దూరంలో నిలబెట్టేవారు. వారిని కనీసం కలవడానికి, మాట్లాడడానికి కూడా ఇష్టపడేవారు కాదు. అలాగే కాన్షీరామ్ కూడా ఎన్నికలలో ప్రజలను "మీరు మా పార్టీకి ఓటేయండి.. ఓటుతోపాటు ఒక రూపాయి నోటు ఇవ్వండి" అంటూ ప్రచారం చేశారు. ఎన్టీఆర్, కాన్షీరామ్లు ఇద్దరూ కలిసి పని చేయాలనుకున్నారు.పార్టీ విధానాలను, ప్రభుత్వ పాలనను రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా అభ్యుదయ విధానాలు, పథకాలతో సమాజం ప్రగతిపథంలో ముందుకుసాగడానికి నిస్వార్థంగా కృషి చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. ప్రజలను దోచుకొనే దోపిడీదారులపై చేసే దండయాత్రే ఈ 'తెలుగుదేశం' అని చెప్పేవారు.

పేదవాడి శ్వేధం నుంచి ఈ పార్టీ పుట్టిందనేవారు. అయితే, ఎన్టీఆర్ ఏనాడూ నినాదాలకే పరిమితం కాలేదు. అడుగడుగునా ఆచరణాత్మక దృక్పథంతో ముందుకు సాగారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రజల ఆదరాభిమానాలను చూరగొని అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్పై డా!! బి.ఆర్.అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, రామస్వామి నాయకర్, త్రిపురనేని రామస్వామి చౌదరిల భావజాల ప్రభావం ఎంతో ఉంది. ఫలితంగానే ఎన్టీఆర్ మహిళలు, బహుజనులు, దళితులు, మైనార్టీల అలాగే జాతీయస్థాయిలో 1950వ దశకంలో రామ్మనోహర్ లోహియా ఒబీసీల ఆకాంక్షలకు సైద్ధాంతిక ప్రతిపత్తి కల్పించి దానినొక రాజకీయ ఎజెండాగా మార్చి ఏవిధంగానైతే.. వారికి రిజర్వేషన్లు అందించడం ద్వారా సముచిత రాజకీయ భాగస్వామ్యం కల్పించాలనుకొన్నారో..

ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాక.. స్థానిక సంస్థలలో తొలిసారిగా బీసీలకు 20% రిజర్వేషన్లు అందించి లోహియా ఆలోచనలను ఆచరణలో చూపించారు. బీసీల సమగ్ర అభివృద్ధికి ఒక విధానాన్ని దేశంలోనే తొలిసారిగా అమలు చేసిన ఘనత ఎన్టీఆర్దే! రాజకీయం అన్నది కేవలం కొన్ని కులాలకే పరిమితం కారాదని, చట్టసభల గుమ్మం ఎక్కడానికి అందరికీ హక్కు ఉందని నిరూపించిన నిజమైన సోషలిస్ట్ ఎన్టీఆర్. ఆ క్రమంలోనే 'మాదిగ దండోరా' ఉద్యమానికి పునాది వేసింది కూడా ఎన్టీఆరే. బాబూ జగ్జీవన్రామ్ విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసి ప్రతియేటా ఆయన జయంతిని సెలవుదినంగా ప్రకటించి ప్రభుత్వపరంగా అధికారిక నివాళి అందించే కార్యక్రమానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. మాదిగలకు రాజకీయాలలో తగిన గుర్తింపు, గౌరవం కల్పించడంలో భాగంగా తన క్యాబినెట్లో మహేంద్రనాథ్కు కీలకమైన ఆర్థికశాఖ అప్పగించారు. టి.ఎన్.సదాలక్ష్మిని తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించారు.ఇక, ఎన్టీఆర్ ప్రారంభించిన రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాలు, సగం ధరకే జనతావస్త్రాలు, వ్యవసాయరంగానికి రూ.50లకే హార్స్పవర్ విద్యుత్, వృద్ధులకు, వితంతువులకు దేశంలోనే మొదటిసారిగా పెన్షన్ తదితర పథకాలతోపాటు వాటితోపాటు మహిళలకు తండ్రి ఆస్థిలో హక్కు, మహిళల విద్య, మహిళలకు రిజర్వేషన్లు మొదలైనవాటితోపాటు మహిళలకు నగరాలలో, పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలనే ఉదాత్తమైన ఆలోచనతో 'తెలుగు మహిళా బహిర్భూమి' పథకం ప్రారంభించారు. ఇవన్నీ చరిత్ర సృష్టించడమేకాక దేశానికి ఆదర్శంగా నిలిచాయి. రాష్ట్రంలోని 3 ప్రాంతాలు కోస్తా, తెలంగాణ, రాయలసీమల సమగ్రాభివృద్ధి కోసం కృష్ణా, గోదావరి, ఇతర నదుల జలాలను సద్వినియోగం చేసుకోవడానికి అన్ని ప్రాంతాలలో సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి తన చిత్తశుద్ధిని చాటుకొన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి ముద్దనూరులో ఓ పవర్లంట్ను, మణుగూరులో సూపర్ ధర్మల్ కేంద్రాన్ని నెలకొల్పారు. ముఖ్యంగా.. వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు, అక్కడ చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు చొరవ చూపారు. గాలేరు-నగరిబీ సింగూరు, వంశధార, జూరాల, శ్రీరాంసాగర్ రెండోదశ ప్రాజెక్టులు రూపుదిద్దుకొన్నది ఎన్టీఆర్ పాలనలోనే. ఆనాటి రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తెలుగుగంగ ప్రాజెక్టును వివాదం చేయాలని ఎంతో ప్రయత్నించినా ఎన్టీఆర్ ఒక్క అడుగు కూడా వెనక్కు వేయలేదు. అదేవిధంగా, రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలలో ఆర్టీసీ బస్టాండ్ల నిర్మాణం, మార్కెట్ యార్డులు, గోడౌన్ల నిర్మాణం జరిగింది కూడా ఎన్టీఆర్ హయాంలోనే. వైద్యవిద్యార్థులకు ప్రత్యేకంగా హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు, తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణకు తెలుగు విశ్వవిద్యాలయం, టాంక్బండ్పై మహనీయుల విగ్రహాల ప్రతిష్టబీ గురుకులాల ఏర్పాటుబీ ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. మొదలైనవెన్నో ప్రజల విద్య, ఆరోగ్య, ఆర్థిక ప్రమాణాలు మెరుగుపర్చడానికి దోహదం చేశాయి. ఇక, ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతోపాటు తెచ్చిన పాలనపరమైన సంస్కరణలు నభూతోనభవిష్యతిగా నిలిచాయి. పటేల్పట్వారీ వ్యవస్థ రద్దు, మాండలిక రాజ్యాంగ విధానం, ఏకగవాక్ష విధానం మొదలైనవి దశాబ్దాలపాటు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు ఎంతో మేలు చేశాయి. తన పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలని, అవినీతికి దూరంగా ఉండాలని ఎన్టీఆర్ పదేపదే చెప్పేవారు. 1984లో కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపిన నాదెండ్ల భాస్కరరావు తెలుగుదేశం ప్రభుత్వాన్ని కూల్చిన సందర్భంలో నెలరోజులపాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో సాగించిన పోరాటంలో తనవెంట నిస్వార్థంగా నడిచిన వారెవరో, అవకాశవాదంగా వ్యవహరించిన వారెవరో ఎన్టీఆర్ స్వయంగా తెలుసుకొన్నారు. దాదాపు నెలరోజులపాటు హైదరాబాద్, నందిహిల్స్లో నిర్వహించిన క్యాంపులలో తన ఎమ్మెల్యేలు కొందరు అనుచిత కోర్కెలు కోరారని తెలుసుకున్న ఎన్టీఆర్ 1985 ఎన్నికలలో అటువంటి వారందరికీ నిర్ద్వందంగా టిక్కెట్లు నిరాకరించారు. ఒకానొక పార్టీ సమావేశంలో పాల్గొన్న నేతలను ఉద్దేశించి.. "కొందరు గడ్డి కరుస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది.. అటువంటి వారిని సహించేది లేదు, ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరిక చేశారు. ఆ సమయంలోనే తన క్యాబినెట్ సహచరుడు ఒకరు ఓ సారా కాంట్రాక్టర్ వద్ద పదివేలు లంచం తీసుకొని పట్టుబడిన సంఘటనలో అతనిపై వెంటనే వేటు వేసి.. అవినీతిని సహించనన్న సందేశాన్ని పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు తెలియజెప్పారు. ఎన్టీఆర్ అంటే ముందుగా అందరికీ గుర్తొచ్చేది ఆయన ఆవేశం, ఆత్మాభిమానం. ఆ రెండూ ఆయనలో నిండుగా ఉండడం వల్లనే రాష్ట్రాలపై కేంద్ర పెద్దల పెత్తనాన్ని సహించలేకపోయారు.

1984 ఆగస్టో జరిగిన సంక్షోభం తర్వాత ఎన్టీఆర్ కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విధానాలపై రాజీలేని పోరాటం చేశారు. కాంగ్రేసేతర పార్టీలను ఏకం చేసి దేశవ్యాప్తంగా 5 చోట్ల కాన్ క్లేవ్లు నిర్వహించారు. భూఫోర్స్ అవినీతి కుంభకోణంపై 105 మంది ఎంపీలతో రాజీనామా చేయించి సంచలనం సృష్టించారు. ఉత్తరాదిన జరిగిన ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో మిత్రపక్షాల తరపున పాల్గొని ప్రచారం చేశారు. అస్సాంలో అస్సాం గణపరిషత్ అధికారంలోకి రావడంలో క్రియాశీలపాత్ర పోషించారు. ఉత్తర దక్షిణ ధృవాలైన వామపక్షాలను, బీజేపీని చెరోవైపు పెట్టుకొని నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ గా 1989లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పతనాన్ని శాసించారు. బీజేపీకి స్నేహహస్తం అందించినా.. ఆ తర్వాత బాబ్రీ మసీదు కూల్చివేత సంఘటనను తీవ్రంగా నిరసించారు. మైనార్టీల అభ్యున్నతికి ఎన్టీఆర్ చిత్తశుద్ధితో కృషి చేశారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటైంది ఎన్టీఆర్ హయాంలోనే. హైదరాబాద్ పాతబస్తీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కులీకుతుబ్షా డెవలప్మెంట్ అథారటీని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ అనేక విశిష్ట లక్షణాలు మూర్తీభవించిన ఓ ఉదాత్త రాజకీయ నాయకుడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్ర, దేశ రాజకీయాలలో ఎన్టీఆర్ యొక్క ముద్రలు, చిహ్నాలు శాశ్వతంగా నిలిచిపోతాయి. ఎన్టీఆర్ సిద్ధాంతాలు భారతదేశ రాజకీయాల్లో నిత్యనూతనం. నిరుడు శతజయంతిని జరుపుకొన్న ఎన్టీఆర్కు యావత్ ప్రపంచం ఘనంగా నివాళులు అర్పించింది. నిరుపేదనే దేవుడిగా భావించి, ఆ దరిద్రనారాయణుడి సేవకే నా జీవితం అంకితం అని చాటి చెప్పిన ఏకైక రాజకీయ నాయకుడు ఎన్.టి.రామారావు.



# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

## ప్రధాని సహా ప్రముఖుల సంస్మరణ

హైదరాబాద్ ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, నవరస నట సార్వాభౌముడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనను ప్రధాని మోదీ సహా ప్రముఖులు గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్టీఆర్ గురించి తెలుగులో ట్వీట్ చేశారు. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ఆయన ధరించిన పాత్రలను , ఆయన నాయకత్వ పటిమను ఇప్పటికీ తలచుకుంటారు.

ఆయన అభిమానులు . ఆయన కలలు కన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తామని ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవి కూడా స్పందించారు. ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నానని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా స్పందించారు. ఆయన కాంగ్రెస్ తరవున సీఎంగా ఉన్నప్పటికీ నివాళి అర్పించారు. ఎన్టీఆర్ తెలుగు జాతి చిహ్నమని.. 101 జయంతి సందర్భంగా ఘన నివాళి అని ప్రకటించారు. విజయశాంతి కూడా సోషల్ మీడియాలో ఎన్టీఆర్కు నివాళి అర్పించారు. భారత రత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు స్మరించుకుని ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న అభిప్రాయాన్ని చెప్పారు.

### ఆ రాష్ట్రాల్లో ఉనికిలో లేని పార్టీకి

# 400 స్థానాలా?

● భాజపా ప్రచారం చేయడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా ● అన్ని సీట్లు ఎలా గెలుచుకోగలదని నిలదీత ● ప్రస్తుత ఎన్నికల్లో భాజపా అనేక సీట్లను కోల్పోతోంది ● ఇండియా కూటమి పుంజుకుంటోందని మరువద్దు ● కనీసం 200 సీట్లు రావడమూ కష్టమే



చండీగఢ్: సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు గెలవడం ఖాయమని కేంద్రంలోని భాజపా పలుమార్లు ప్రచారం చేయడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో ఉనికిలో లేని ఆ పార్టీ అన్ని స్థానాలను ఎలా గెలుచుకోగలదు అని ఎద్దేవా చేశారు. అమృత్సర్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే.. మోదీ సర్కార్పై విమర్శలు చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం భాజపా సీట్లను కోల్పోతోంది. ఈ క్రమంలోనే ఇండియా కూటమి పుంజుకుంటోంది. తమిళనాడు, కేరళ, తెలంగాణలలో భాజపా ఉనికిలోనే లేదు. కర్ణాటకలో బలంగా లేదు. మహారాష్ట్రలో బలహీనంగా ఉండగా.. పశ్చిమబెంగాల్, ఒడిశాలలో పోటీ ఉంది. అలాంటప్పుడు కాషాయ పార్టీ 400 సీట్లు ఎలా గెలవగలదు? కనీసం 200 సీట్లు రావడమూ కష్టమే అని ఖర్గే ఎద్దేవా చేశారు.

**మీ ఉద్యోగం గురించి ఆలోచించండి...**

ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే.. ఖర్గే ఉద్యోగం ఊడిపోతుందని కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించడంపై హస్తం పార్టీ నేత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను ఉద్యోగం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసుకునేందుకే వచ్చా. జూన్ 4 తర్వాత షా.. తన ఉద్యోగం గురించి ఆలోచించుకోవాలి అని కౌంటర్ ఇచ్చారు.

**ఆయన గొప్పలు చెప్పుకోలేదు...**

బహిరంగ సభల్లో ప్రధాని మోదీ చాలా విషయాలు మాట్లాడతారు. కానీ, ఆయన తక్కువ పని చేస్తారని ఆరోపించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూ.72 వేల కోట్ల వ్యవసాయ రుణాలు కేంద్రం ఇచ్చింది. ఏ రోజూ ఆయన గొప్పలు చెప్పుకోలేదు. కానీ, మోదీ సర్కార్ మాత్రం చిన్న విషయాలను కూడా గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే విమర్శించారు.

# పోటాపోటీగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు




2024 జూన్ 2వతేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం అవిర్భవించి పదేళ్లు పూర్తి కానుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం,బీఆర్ఎస్ పోటాపోటీగా ఉత్సవాలు నిర్వహించనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండులో ఘనంగా కార్యక్రమం చేపడుతుండగా, మరో వైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కూడా తెలంగాణ భవన్లో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటాపోటీగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నాయి. దశాబ్ది ఉత్సవాల శోభతో తెలంగాణ రాష్ట్రం కళకళలాడనుంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్సులో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్సులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ఉద్యమకారులను సైతం సన్మానించాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పరేడ్ మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం నిర్వహించనున్న పరేడ్ గ్రౌడ్ను సందర్శించిన శాంతికుమారి అధికారులకు పలు సూచనలు చేశారు.

**తెలంగాణ చిహ్నంలో చార్మినార్ :** తెలంగాణ రాష్ట్ర నూతన అధికార చిహ్నంలో పురాతన చార్మినార్, కాకతీయ కళా తోరణం హైలైట్ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిహ్నం రూపకర్తలకు సూచించారు. జూబ్లీహిల్స్లోని తన నివాసంలో చిహ్న రూపకర్త రుద్ర రాజేశంతో రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజేశం బృందం 12 ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందించింది. రేవంత్ రెడ్డి ఒక చిహ్నాన్ని ఖరారు చేసి సవరణలు చేయాలని కోరారు. జూన్ 2వతేదీన పరేడ్ గ్రౌండ్లో జరిగే అధికారిక రాష్ట్రావతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి అధికారిక చిహ్నాన్ని, గీతాన్ని విడుదల చేయనున్నారు.

**జయజయహే తెలంగాణ గీతం ఖరారు**

రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ నిడివి దాదావు ఖరారైంది. ప్రభుత్వం సూత్రప్రాయంగా 2 నిమిషాల 30 సెకన్ల నిడివికి ఓకే చేసింది. ఇందులో నాలుగు చరణాలు ఉండనున్నట్లు సమాచారం. రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి రేవంతడ్డి సంగీత దర్శకుడు కీరవాణితో ఆయన స్టూడియోలో భేటి అయ్యారు.ఈ గేయానికి సంబంధించి మూడు వెర్షన్లను కీరవాణి సిద్ధం చేసి సీఎంకు వినిపించారు. వాటిలో 2.30 నిమిషాల నిడివి ఉండే గీతాన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో పాడుకోవడానికి ఖరారు చేసినట్టు సమాచారం. కవి అందెశ్రీ రాసిన మొత్తం గేయాన్ని 13 నిమిషాల నిడివితో రికార్డు చేసినట్లు సమాచారం. 3.30 నిమిషాలపాటు ఉండే మరో వెర్షన్ను కూడా రికార్డు చేసినట్లు తెలుస్తోంది.

**సోనియా చేతుల మీదుగా రాష్ట్ర గీతం విడుదల :** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా చేతులమీదుగా జూన్ 2వతేదీన తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విడుదల చేయించాలని నిర్ణయించారు. సోనియాను రాష్ట్ర దశాబ్ది వేడుకకు ఆహ్వానించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. జూన్ 1వ తేదీ నుంచి మూడు రోజుల పాటు తెలంగాణ దశాబ్ద వేడుకలు జరగనున్నాయి. తెలంగాణ కోసం పోరాడి, ఉద్యమాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ఘనత బీఆర్ఎస్దేనని కేసీఆర్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు.

**మూడు రోజుల పాటు ఉత్సవాలు :** జూన్ 1వతేదీన గన్పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్బండ్పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.జూన్ 2వతేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న దశాబ్ది ముగింపు వేడుకల సభను హైదరాబాద్లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయనున్నారు. జూన్ 3 రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

**మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ :** మలిదశ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వేళ.. మానుకోట ఘటన ఓ చారిత్రాత్మక సందర్భం అని మాజీ మంత్రి హరీష్ రావు మంగళవారం ఎక్స్ లో పోస్టు పెట్టారు.

# మంచుకొండల్లో మృత్యు ఘంటికలు

● ఎవరెస్టులో 8కి చేరిన మరణాలు ● పర్వతారోహణ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురైన భారతీయుడు ● చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడి



భూటాన్ : ప్రపంచంలో అత్యంత ఎత్తైన శిఖరం ఎవరెస్టును అధిరోహించేందుకు ఔత్సాహిక పర్యటకులు క్యూ కడుతున్నారు. ఈ సాహసయాత్ర చేసే క్రమంలో అక్కడి ప్రతికూల పరిస్థితులు, అనారోగ్యం కారణంగా కొందరు ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. పర్వతారోహణ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న ఓ భారతీయుడు ప్రాణాలు కోల్పోయాడు. ఇలా ఈ సీజన్లో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందినట్లు నేపాల అధికారులు వెల్లడించారు. బాన్షీలాల్ (46) అనే భారతీయ పర్వతారోహకుడు గతవారం ఎవరెస్టు మార్గంలో చిక్కుకుపోయాడు. అతన్ని రక్షించిన రెస్క్యూ సిబ్బంది.. కాఠ్మాండూలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న ఆయన మరణించినట్లు నేపాల్ పర్యటక శాఖ పేర్కొంది. ఇలా ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది చనిపోయారని తెలిపింది. బ్రిటన్కు చెందిన ఓ వ్యక్తితో పాటు ఇద్దరు నేపాలీ షెర్పాల(గైడ్లు) ఆచూకీ లభించకపోవడంతో వారూ మరణించినట్లుగానే భావిస్తున్నారు. అయితే, మునుపటితో పోలిస్తే ఈసారి ఎవరెస్టులో మరణాల సంఖ్య తక్కువగానే ఉందని అధికారులు చెబుతున్నారు. గతేడాది మృతుల సంఖ్య 18గా నమోదైంది.

**డెత్ జోన్లోనే:** ఎవరెస్టు పర్వతారోహణ క్రమంలో సంభవించే మరణాలన్నీ 8వేల మీటర్ల ఎత్తు పరిధిలోనే నమోదవుతున్నాయి. దీన్నే డెత్ జోన్గా పరిగణిస్తారు. ఇక్కడ ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా ఉండటం, ప్రతికూల వాతావరణం వంటివి అనారోగ్యం ముప్పును పెంచుతాయి. దీంతో తీవ్ర అస్వస్థతకు గురికావడంతోపాటు పర్వతాల్లో జారిపడటం వంటివీ చోటుచేసుకుంటాయి. ప్రపంచంలో ఎత్తైన తొలి పది పర్వతాల్లో ఎనిమిది నేపాల్లోనే ఉన్నాయి. ఈ ఏడాది దాదావు 900 మంది ఔత్సాహిక పర్వతారోహకులకు అక్కడి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. వీరిలో 419 మంది ఎవరెస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు.



### కీరవాణి మ్యూజిక్ చేయడానికిది

# నాటు నాటు పాట కాదు

● ఒక రణ నినాదం, ధిక్కార స్వరం ● తీవ్ర విమర్శలతో బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ట్వీట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గీతం వివాదం రాను రాను రాజుకుంటోంది. కీరవాణి మ్యూజిక్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నేతలు గొంతులు సవరించుకుంటున్నారు. ఇవాళ దీనిపై సుదీర్ఘమైన విమర్శలతో ట్వీట్ చేసిన బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ రేవంత్ సర్కారుపై విరుచుకు పడ్డారు. కీరవాణి సంగీత సమకూర్చడానికి ఇది నాటు నాటు పాట కాదని... తెలంగాణ రణ నినాదమని గర్జించారు. అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర గీతంపై 'ఆంధ్రా' సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి పెత్తనం ఏంది భై ? గీత స్వరకల్పనకు మళ్లీ ఇప్పుడేం అవసరమొచ్చింది? అయినా తెలంగాణ కవులపై ఆంధ్ర సంగీత దర్శకుల పెత్తనం ఇంకెంత కాలం? అదీ తెలంగాణ వచ్చి పదేళ్లయినంక? అంటూ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ... కీరవాణి స్వరకల్పన చేయడానికి ఇదీ నాటు నాటు పాట కాదు. నాటి ఆంధ్ర పాలకుల పెత్తనంపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన వందల మంది అమరుల త్యాగాలు, 4 కోట్ల ప్రజల కలల ప్రతి రూపం. ఒక రణ నినాదం. ధిక్కార స్వరం.

అందెశ్రీ ఇచ్చిన ఒరిజినల్ ట్యూన్తోనే ఈ గీతాన్ని యావత్తు తెలంగాణ ఆనాడు ఆలాపించింది. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 3, 2011 విద్యార్థి గర్జనలో లక్షల మంది ప్రజలు ఈ గీతాన్ని సామూహికంగా ఆలాపించిన తీరు చూసుంటే మీరు ఈ దుస్సాహసం చేయరు. మీరప్పుడు అక్కడ ఉండే అవకాశం లేదు కాబట్టి బహుశా మీకిది తెల్వదు. నేనారోజు అక్కడ ఉన్న కాబట్టి చెబుతున్న. అని రాసుకొచ్చారు. టాలీవుడ్, తెలంగాణ ఉద్యమం వేరువేరు. టాలీవుడ్ వినోదం కోసం ఉంది. తెలంగాణ గీతం అనేది ఉద్యమ సమయంలో తెలంగాణ నినాదాన్ని ఒకచోట చేర్చిన భావోద్వేగం. జనగణమన, వందేమాతరం చిత్రాలకు ట్యూన్ ఇచ్చింది హాలీవుడ్ కాదు. అని అన్నారు. పాపం అందెశ్రీ అమాయకుడు, నిస్సహాయుడు కాబట్టి మౌనంగా కూర్చున్నడు. మీరేం చేసినా భరిస్తున్నడు మీరు ఆంధ్ర సంగీత కళాకారులకు అంత ముచ్చటపడితే దయచేసి ఏపీకి వెళ్లి అక్కడ సీఎం అవ్వండి. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చుంటే తెలంగాణ ప్రజల భావోద్వేగాలను గౌరవించి తెలంగాణ ప్రతిభను ప్రోత్సహించాలి సార్. ప్రజాప్రతినిధులు, ఆంధ్రా ఏజెంట్ల పాలన మనకు చాలు. ఇలాంటి దోపిడీ పాలనకు వ్యతిరేకంగా ఎన్నో తరాలు పోరాడి ప్రాణాలు కోల్పోయాయి. అని అన్నారు. తెలంగాణ ప్రజలారా, జూన్ 2 నాడు ఆంధ్ర సంగీతకారులు స్వరకల్పన చేసిన మన తెలంగాణ గీతాన్ని పాడుకుందమా, లేక మన ఒరిజినల్ గీతాన్నే పాడుకుందమా?? అని పిలుపునిచ్చారు ప్రవీణ్కుమార్. చెప్పాలంటే బాధగా ఉందని ముగించారు.

# ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు

● ఏసీబీ అదుపులో 6 గురు ఏజెంట్లతో పాటు ఆర్టీఏ డ్రైవర్ ● 61600 నగదు స్వాధీనం ● విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం ● ఏసీబీ డీఎస్పీ సాంబయ్య

మహబూబాబాద్ (సూర్య) ప్రతినిధి, మే28: మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఆర్టీఏ కార్యాలయం లో పెద్ద ఎత్తున అవకతవకలు, అవినీతి ఆరోపణలు రావడంతో ఏసిబి అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఆర్టీఏ కార్యాలయంలో అనధికారకంగా ఉన్న6 గురు ఏజెంట్ల, తో పాటు ఆర్టీవో గౌస్ పాషా డ్రైవర్ సుబ్బారావు ను ఏసీబీ అధికారులు అదుపు లోకి తీసుకున్నారు. అనధికారికంగా కార్యాలయంలో ఉన్న ఆరుగురు ఏజెంట్ల నుంచి 45100 నగదు,డ్రైవర్ నుంచి 16500 నగదు తో పాటు నూతన లైసెన్స్ లు ,రెనివల్స్,ఫిట్ నెస్ కు సంబంధించిన కాగితాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. కౌంటర్ల లో పనిచేసే ఉద్యోగుల వద్ద డిక్లరేషన్ కన్నా ఎక్కువ నగదు లభ్యం అయిందని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఏసిబి అధికారులు తెలిపారు. సందర్భంగా ఏసిబి డీఎస్పీ సాంబయ్య మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మహబూబాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో అవకతవకలు జరుగుతున్నాయని డిజి ,సివి ఆనంద్ ఆదేశాలతో ఈ దాడులు నిర్వహించామన్నారు.





కార్యాలయంలో 6గురుఏజెంట్ల తో పాటు ఆర్టీవో గౌస్ పాషా డ్రైవర్ సుబ్బారావు ను అదుపులో తీసుకున్నామని,వీరి నుంచి నగదు , పలు కాగితాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏజెంట్లు , డ్రైవర్లు,అనధికార వ్యక్తులు కార్యాలయంలో ఉండకూడదని డీడీలు,చెక్కులే ఉండాలని,అందుకు విరుద్ధంగా వీరి వద్ద నగదు ఉందని , నగదును స్వాధీనం చేసుకున్నామని,దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో సిఐలు శ్యాంసుందర్ ఎల్.రాజు,ఎస్.రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షోభంలో ప్రపంచం

● భారత్‌కు బలమైన నేత అవసరం ● అనేక సంఘర్షణలతో ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితులు ● భారత విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్



న్యూఢిల్లీ : అనేక సంఘర్షణల కారణంగా ప్రపంచం ప్రస్తుతం సంక్షోభ పరిస్థితుల్లో చిక్కుకుందని భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఈ వివాదాలకు ఇప్పట్లో తెరపడేలా కనిపించడం లేదని చెప్పారు. ఇటువంటి విపత్కర సమయంలో భారత్కు బలమైన నాయకత్వం ఉందనే సందేశాన్ని ప్రపంచ వేదికపై చాటాల్సిన అవసరం ఉందన్నారు. లోక్సభ ఎన్నికలు చివరిదశకు చేరుకున్న వేళ.. ఓటర్లు తెలివిగా ఓటు వేయాలంటూ ఆయన పిలుపునిచ్చారు.ఒకవైపు ఉక్రెయిన్– రష్యా యుద్ధం జరుగుతోంది. మరోవైపు ఇజ్రాయెల్–గాజా– ఇరాన్ల మధ్య పోరుతో పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొంది. ఇటువంటి సంఘర్షణలతో ప్రపంచం ఉద్రిక్త పరిస్థితుల్లో ఉంది. ఈ విభేదాలు ఇప్పట్లో ముగిసేలా లేవు. మన దేశ సరిహద్దుల్లోనూ కొన్ని సమస్యలు ఉన్నాయి. అందుకే ఇక్కడ స్థిరమైన ప్రభుత్వం అవసరం. శక్తిమంతమైన నాయకుడు కావాలి అని ప్రధాని నరేంద్రమోదీని ఉద్దేశించి జైశంకర్ మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు. మరో నాలుగైదేళ్లు కష్టకాలం ఉండనుంది. మన సరిహద్దుల్లోనూ అటువంటి సంఘర్షణలకు అవకాశం లేకపోలేదు. 1962లో చైనా మననుంచి ఆక్రమించిన భూభాగంలో రోడ్లు, వంతెనలు, నివాస ప్రాంతాలను నిర్మిస్తోంది. పాకిస్థాన్ సమన్వయంతో సియాచిన్కు రోడ్డు నిర్మించింది. భారత్ కూడా అక్కడ బలగాలను మోహరించింది. రవాణా సౌకర్యాలు మెరుగుపర్చింది. భారత్–చైనా సరిహద్దు భద్రత విషయంలో భారత్ తన బడ్జెట్ను రూ.3 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్లకు పెంచింది అని చెప్పారు.

# ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నాం

### రేవంత్ రెడ్డి ట్వీట్...

● ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురి నివాళి
● పార్టీలకతీతంగా బీజేపీ, కాంగ్రెస్ నేతల నివాళి
● ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల ట్వీట్







తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు నాయకులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తదితర తెలంగాణ నేతలు కూడా ఆయనను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎన్టీఆర్ తెలుగుజాతి చిహ్నాం. ఆ మహనీయుడి 101 జయంతి సందర్భంగా ఘన నివాళి.' అంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. 'ప్రముఖ చలనచిత్ర నటులు, నటరత్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రివర్యులు డా.నందమూరి తారకరామారావు గారి జయంతిని పురస్కరించుకుని వారికి ఘననివాళులు అర్పిస్తున్నాను.' అంటూ కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. 'తన నటనతో దేశ సినీ రంగంలో చెరగని ముద్ర వేసిన ధీశాలి.. ఏ పాత్రలోనైనా అవలీలగా పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెలుగుతనానికి తేనియలద్దిన తేజోవిరాళి, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలి.' అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల వేడుకలు

● జూన్ 1వ తేదీ నుంచి 3 వరకు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ● గన్ పార్క్ అమరవీరుల స్తూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దనున్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ ● హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కేసీఆర్ అధ్యక్షతన ఉత్సవాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. జూన్ 1వ తేదీ నుంచి 3 వరకు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ ఒకటిన గన్ పార్క్ అమరవీరుల స్తూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దనున్న అమరజ్యోతి వరకు సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పిస్తారు. రాష్ట్రం వచ్చి దశాబ్దికాలం గడుస్తున్న నేపథ్యంలో దశాబ్ది ముగింపు వేడుకల సభను హైదరాబాద్లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజున హైదరాబాద్లోని పలు ఆసుపత్రుల్లో, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 3న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యాలయాల్లో.. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు నిర్వహిస్తారు.

# 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం

● కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆరోపణలు ● అధికారంలోకి వచ్చీ రాగానే స్కాంలకు తెరలేపిందని ఫైర్ ● సన్నబియ్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయన్న మాజీ మంత్రి ● గ్లోబల్ టెండర్ల పేరుతో కుంభకోణం చేసింది: కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇలా అధికారంలోకి వచ్చిందో లేదో అలా అవినీతికి తెరలేపిందని, 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సన్నబియ్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు గ్లోబల్ టెండర్లు పిలవడం వెనక అధికార పార్టీ అవినీతి దాగుందని కేటీఆర్ చెప్పారు. ఒకేరోజులో గైడ్ లైన్స్ జారీ చేసి అదేరోజు టెండర్లు ఆహ్వానించడం వెనక మతలబు ఇదేనని ఆరోపించారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా వారిని పక్కన పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్రీయ బండార్ సంస్థ మనీలాండరింగ్ కు పాల్పడడంతో తమ ప్రభుత్వం బ్లాక్ చేయగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూల్స్ బ్రేక్ చేసి కేంద్రీయ బండార్ తో పాటు నాలుగు సంస్థలకు వంతపాడుతోందని విమర్శించారు. ఈ సంస్థలు రాష్ట్రంలోని 4 వేల మంది రైస్ మిల్లర్లను బెదిరింపులకు గురిచేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. మధ్యాహ్న భోజన పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరుతో మరో కుంభకోణం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. ఈ రెండు స్కాంలు కలిపి రూ.1100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. ఈ స్కాంలలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేకమంది హస్తం ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్రం కానీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎఫ్ సీఐ కానీ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో కేంద్రం, ఎఫ్సీఐ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే తాము న్యాయ పోరాటానికి దిగుతామని, దోషులను ప్రజల ముందు నిలబెడతామని కేటీఆర్ చెప్పారు.



# కీరవాణితో తెలంగాణ గీతంపై ట్రోలింగ్..

### తనకు సంబంధం లేదన్న సీఎం రేవంత్

హైదరాబాద్ : అందెశ్రీ రచించిన జయ జయహే అనే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంలో ఎంపిక చేశారన్న విషయం తెలిసిందే. ఈ పాటలో కొన్ని చరణాలను మార్పులు చేర్పులు చేసి.. టాలీవుడ్ సంగీత దర్శకుడు కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి ఆంధ్రా మూలాలున్న ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందించడంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. రాష్ట్ర ఆత్మగౌరవంగా భావించే గీతానికి సంగీతాన్ని అందించే బాధ్యత ఒక ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యక్తికెలా ఇస్తారంటూ.. సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. తాజాగా ఈ ట్రోలింగ్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణలో రాచరిక ఆనవాళ్లకు చోటులేదన్నారాయన. తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలే గుర్తొస్తాయని, అవి గుర్తొచ్చేలాగే చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రాజముద్ర రూపకల్పన డిజైన్ బాధ్యతను ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ కు, రాష్ట్ర గీతం బాధ్యతను.. ఆ పాటను రాసిన అందెశ్రీకి అప్పగించామని చెప్పారు. పాటకు కీరవాణి సంగీతం అందించే విషయంలో తనకెలాంటి సంబంధం లేదని, తుది నిర్ణయం అందెశ్రీకే వదిలేశామని తెలిపారు.

ఇదిలా ఉంటే.. తెలంగాణ గీతానికి సంగీతాన్ని సమకూర్చాలని ఆంధ్రా మూలాలున్న కీరవా ణికి అవకాశం ఇవ్వడంపై ఒక యువకుడు ఫోన్ లో అందెశ్రీని ప్రశ్నిస్తున్నట్లు ఉన్న ఆడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మరి ఈ విషయంపై అందెశ్రీ స్పందిస్తారో లేదో చూడాలి. మరోవైపు కాంగ్రెస్ నేతలు కీరవాణి పై బీఆర్ఎస్ విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పుల్లెల గోపీచంద్, పీవీ సింధు వంటి వారికి అవకాశాలు ఇచ్చినపుడు గుర్తురాని ఆంధ్రా మూలాలు ఇప్పుడెందుకు గుర్తొచ్చాయని ప్రశ్నిస్తున్నారు.

# రిజర్వేషన్లు 20 నుండి 40 శాతంకు పెంచాలి

### మంత్రి సీతక్కతో బీసీ సంఘం నేతలు చర్చలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పంచాయతీరాజ్ సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం కు పెంచాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో బీసీ సంఘం నేతలు చర్చలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని జాతీయ బీసీ సంఘం నాయకులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్కతో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, రాజకుమార్, నిరంజన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం వచ్చే జూన్ నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరువుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. ఇంకా కులగణన ప్రక్రియ ప్రారంభించలేదు. ఇది పూర్తి కావడానికి 2నెలలు పడుతుంది. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరువుతారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తొందరగా ఏముందని ప్రశ్నించారు. బి.సి రిజర్వేషన్లను పెంచిన తర్వాత జరపాలని కోరారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభలలో ప్రతిరోజు కులగణన జరువుతామని, దాని ప్రకారము విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని బడ్జెట్ కేటాయిస్తామని – బిసి ఎజెండా ఎత్తుకొని బీసీల అభిమానం చూర గొంటుంటే ఇక్కడ బీసీలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 45శాతం ప్రాతినిధ్యం కల్పించారు. జనరల్ స్థానాలలో కూడా బీసీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీపీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు ఇస్తుంటే ఇక్కడ ఎన్నికల వాగ్దానం ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం తగదు అన్నారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉధ్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి రామ రావు స్పందించి బి.సి.లకు , మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు.

రాజ్యాంగ సవరణ చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బి.సి



రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించి పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 శాతం నుండి 42 శాతం కు పెంచాలి. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కులాల వారి లెక్కలు తీస్తామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని పలు బహిరంగ సభలలో ప్రసంగిస్తున్నారు.

ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించిన తర్వాత విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు 29 శాతం నుంచి జనాభా ప్రకారం 50శాతంకు రాహుల్ గాంధీ పెంచుతాం అని ప్రకటించారు. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి. ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం యున్న 11 పెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలన్నారు. ఈ విషయమై మంత్రి మంత్రి సీతక్క బీసీ సంఘం నేతలకు హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి డిమాండ్ ను అమలు చేస్తామని పంచాయితీ రాజ్ మంత్రివర్యులు సీతక్క హామీ ఇచ్చారు.

### కార్పొరేట్ జూనియర్ కాలేజీల, పాఠశాలల ప్రైవేట్ ఫీజుల ఫీజులపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

### బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ప్రైవేట్ పాఠశాల వసూలు చేస్తున్న పై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినది ఏమనగా ఇంకా ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలు రాలేదు. కానీ కొన్ని ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్లు ప్రారంభించారు. అలాగే పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం ఇంటర్ ఫస్ట్ ఇయర్ కు 17 50, ఇంటర్ సెకండియర్ కు 1940 ఫీజు రేటు నిర్ణయించింది. కానీ ఏ కాలేజీ కూడా ఈ ప్రభుత్వ ఫీజుకు లోబడి వసూలు చేయడం లేదు. కాలేజ్ కాలేజీకి ఒక రేటు ఉందన్నారు. కార్పొరేట్ కాలేజీల్లో, పాఠశాలలో ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ తదితర కాలేజీలు, పాఠశాలలు విచ్చలవిడిగా హద్దు పద్దు లేకుండా ఫీజులు ప్రతి ఏటా పెంచుతున్నారు. ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ కు 3లక్షలు, ఏర్ కండిషన్ కాలేజీలకు 3లక్షల 50 వేలు వసూలు చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో కూడా 3-4 లక్షలు వసూలు చేస్తున్నారు. ఇంటర్ తో పాటు నీట్- జేఈఈ లాంగ్ టర్మ్, పార్ట్ టర్ములకు ఇంకా అదరవు ఫీజులు వసూలు చేస్తున్నారు.ఒక కాలేజీకి, పాఠశాలకు పర్మిషన్ తీసుకొని హైదరాబాద్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కాలేజీ వందల సంఖ్యలో బ్రాంచ్ లు పెంచి నడుపుతున్నారు.ఇంతకుముందు పర్మిషన్ యుండి నడవలేని - సంఖ్యలేని కాలేజీలను, పాఠశాలలను తీసుకొని వాటి పేరు మీద పర్మిషన్, తీసుకొని ఈ పేరు మీద వేరే బోర్డు పెట్టి కాలేజీలు, పాఠశాలలు నిర్వహిస్తున్నారు. కాలేజీ అడ్మిషన్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ షెడ్యూలు జారీ చేయలేదు. కానీ కొన్ని కార్పొరేట్ కాలేజీలు మధ్యలో బ్రోకర్లను పెట్టి 10వ తరగతిలో ఉన్న విద్యార్థుల అడ్రస్ తీసుకొని ఇంటికి వెళ్లి మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారు.

గత సంవత్సరంలో ఉన్న ఫీజులు ఇప్పుడు లేవు. భారీగా పెంచారు. కార్పొరేట్ కాలేజీలు, పాఠశాలలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్యార్థులను అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. ఫీజులను కూడా వాయిదాల్లో చెల్లించే అవకాశం ఇవ్వటం లేదు. ఇంటర్ బోర్డు విద్యాశాఖ నియంత్రణలో ఈ కాలేజీలు, పాఠశాలలున్నాయా? లేవా? అన్న అనుమానం కలుగుతున్నది. అనుమతులిచ్చే వరకే ఇంటర్ బోర్డు పరిమితం అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి ఈ కాలేజీల, పాఠశాలల దోపిడీని అడ్డుకోవాలన్నారు. ఇంటర్ చదివే వారిలో అత్యధికులకు ఫీజులే ప్రధాన సమస్య కార్పొరేట్ కాలేజీల్లో, పాఠశాలలో ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఫీజుల చెల్లించలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి కామన్ ఫీజు విధానాన్ని రూపొందించాలి. లేదంటే ప్రజా ఉద్యమం వస్తుందన్నారు. ఇంటర్ బోర్డు సైతం ప్రైవేట్ కాలేజీలు అంటే తమకుసంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నదని, విద్యాశాఖ కార్పొరేట్ పాఠశాలల నిర్వహణపై నియంత్రణ లేదు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు పాతరేస్తున్నాయి. చాలా కాలేజీలలో, పాఠశాలలో సరియైన వసతి సౌకర్యాలు యుండవు. కొన్ని కాలేజీలకు వచ్చిన గుడ్ విల్ తో అమ్మి ప్రచారం చేసి సొమ్ము చేసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు ఎలాంటి సూపర్ వైజన్, నియంత్రణ లేదు. లంచాలకు మరిగి చూసి చూడనట్లు పోతున్నారు. రాష్ట్రంలో ఈ విద్యా వ్యాపారంగా మార్చి వేల కోట్లలో ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణను విద్యా శాఖ అధికారులు



గాలికొదిలేసింది. ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ కాలేజీల, పాఠశాలల మాఫియాను ఆదుపు చేయలేకపోతున్నారు. దీంతో యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయన్నారు. ఫీజుల వసూలు విషయంలో కాలేజీలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ప్రింటెడ్ పేపర్లు యుండదు. తల్లిదండ్రులు అడ్మిషన్కు వెళితే ఓ పేపర్పై కొటేషన్ రాసి చూపిస్తారంతే. ఈ కొటేషన్ ను తల్లిదండ్రు లకు ఇవ్వరు. ఇలా చేస్తే రీకార్డుగా దొరికిపోతామన్న భయంతో కాలేజీలు జాగ్రత్తపడుతున్నాయి. ఫొటోలు తీసుకుంటారేమోనని కనీసం సెల్ ఫోన్లు కూడా అనుమతించరు. కొన్ని కాలేజీలు కట్టిన ఫీజు మొత్తానికి రశీదులు ఇవ్వటం లేదు. ఆన్లైన్ చెల్లింపులూ నిషిద్ధమే. నగదు ఉంటేనే ఫీజులు కట్టించుకుంటున్నాయి. చెక్కులనుకూడా కొన్ని కాలేజీలు అనుమతించడం లేదు. బ్లాక్ మని దండా కొనసాగిస్తున్నారు.

ఒకే విద్యాసంస్థ నిర్వహిస్తున్న క్యాంపస్లలో ఫీజుల్లో వ్యత్యాసం ఉంటుంది. ప్రాంతాన్ని బట్టి. క్యాంపస్ ను బట్టి ఫీజులు గుంజుతున్నారు. హైదరాబాద్ నాగోల్ నీట్ (ఏసీ క్యాంపస్) లో ఫీజులు రూ.2 లక్షల పైమాటే. కూకట్పల్లి, నిజాంపేట, బాచు పల్లి, నాగోల్, . నగర్, కొల్లూరు క్యాంపస్లలో ఫీజులు రూ.2.5 లక్షలు నుంచి 5 లక్షలు దాటాయి. మాదాపూర్ అయ్యప్ప సొసైటీల్లోని కాలేజీల్లో ఫిబ్రవరి వరకు ఫీజు రూ.2.5 లక్షలు ఉండగా, పదో తరగతి పరీ క్షలు పూర్తికాగానే ఏకంగా రూ. లక్ష పెంచారు. దీంతో ఫీజు రూ.3.5 లక్షలకు చేరింది. మాదా పూర్ మెయిన్ క్యాంపస్లో అడ్మిషన్ కోసం ఎంత చెబితే అంత ఫీజు కట్టేందుకు సిద్ధమైనా ఎగ్జామ్ రాయకుండా అడ్మిషన్ ఇవ్వరు. హైదరా బాద్ నల్లకుంటలోని పలు కాలేజీల్లోనూ రూ.2.5 లక్షల వరకు ఫీజు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం జూనియర్ కాలేజీలలో 9.78 లక్షల మంది విద్యార్థులు ఉంటే గురుకులాలు, ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్నది 3.29 లక్షల మంది మాత్రమే. అంటే 6.49 లక్షల మంది (70 శాతం) ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీల్లోనే చదువుతున్నారు. ఫీజుల నియంత్రణలో పలు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. పటిష్టమైన విధానా లను అనుసరిస్తున్నాయి. విద్యా రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో యుండాలి. ఆ విధంగా ప్రభుత్వ విధానాలు యుండాలి. మన దగ్గర ఫీజుల నియంత్రణను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ప్రేవేటు యజమాన్యాలకు ఇష్టరీతిగా, స్వేచ్ఛగా వదిలి పెట్టరాదు. రాజస్థాన్ లో రాష్ట్రంలో ఫీజులను ఖరారు చేసేందుకు 3 కమిటీలు ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలోని ఈ కమిటీలు ఫీజులను ఖరారు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో స్కూళ్లు, జూని యర్ కాలేజీలకు మూడేండ్లకుగానూ ఒకేసారి ఫీజులను ఖరారుచేసి, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలకు వేర్వేరు ఫీజు విధానాన్ని అమలు పరుస్తున్నారు. గుజరాత్ లో 2017-18 నుంచి నిర్దిష్ట ఫీజు విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించి స్కూళ్లవారీగా ఫీజులను ఆన్లైన్లో పొందుపరిచారు. మన దగ్గర ఫీజుల నియంత్రణను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ఇలాగే కేరళ పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో ఫీజుల నియంత్రణ చట్టం ఉందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఫోన్ ట్యాపింగ్ అతిపెద్ద కుంభకోణం

- దేశానికి మాయని మచ్చ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత ప్రభుత్వం చేసిన ఫోన్ టాపింగ్ అతిపెద్ద కుంభకోనమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ సుభాష్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ కుంభకోణాలు, నేరాల్లో మరో అతిపెద్దది ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం. ఇది దేశానికే మాయని మచ్చ. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం, వారి సన్నిహిత పోలీసు అధికారుల బృందం నడిపించిన ఈ వ్యవహారం దేశాన్నే కుదిపేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్నే పరిహాసం చేసే స్థాయిలో సెల్ ఫోన్ ట్యాపింగ్ లు చేయించడం చూస్తుంటే రాష్ట్రాన్ని, దేశం ఎంత ప్రమాదంలో పడుతుందో అర్థమవుతోందన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావు, భుజంగరావు, తిరుపతన్న వంటి పోలీసు ఆఫీసర్లతో ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించి రాజకీయ స్వార్థం కోసం వాడుకొని, వ్యక్తిగత స్వేచ్ఛను హరించి, దేశ భద్రతకు విఘాతం కలిగే విధంగా వ్యవహరించి వారిని శిక్షించాల్సింది పోయి.. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు.పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగులన్నీ అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే చేయించినట్లు ప్రభాకరరావు అంగీకరించినట్లు తెలిసింది. ఇప్పుడు మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతోనే ప్రత్యర్థి పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. కేసీఆర్ను ఇంకా ఎందుకు అరెస్టు చేయట్లేదు..? బిజెపి నాయకుల ఫోన్లను కేసీఆర్ అండ్ టీమ్ ఫోన్ ట్యాపింగ్ చేయించినట్లు అనుమానాలున్నాయి. గతంలోనూ బిజెపి నాయకుల ఫోన్లు ట్యాప్ చేసి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం డ్రామా నడిపించింది వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ ను కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. అనేక ఆరోపణలపై సిట్లు వేయడం.. మూసివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధారణంగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ధరణి కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్ వంటి వ్యవహారాల్లో సూత్రధారులను కాపాడుతూ.. కాంగ్రెస్ అధికారాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తోందన్నారు.నీకు నేను.. నాకు నువ్వు అనే రీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొంగాట ఆడుతున్నాయి. నువ్వు కొట్టినట్లు చెయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా అనే తరహాలో పైకి విమర్శలు చేసుకుంటూ.. సీట్ల ఒప్పందాలు, పార్టీ ఫిరాయింపుల వ్యవహారాన్ని అధికారికంగా నడిపించడం సిగ్గుచేటు. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందన్నారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాశ్రేయస్సుకు సంబంధించిన అంశం. ఇందుకోసం కేంద్ర హోంశాఖ పాత్ర కీలకంగా



ఉంటుందన్నారు. దేశ సమగ్రతకు, దేశ సార్వభౌమత్వానికి, పొరుగు దేశాల నుంచి దేశ భద్రతకు ముప్పు వాటిల్లినప్పుడు, ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తున్నారనే అనుమానం కలిగిన సందర్భాల్లో మాత్రమే ఫోన్ ట్యాపింగ్ అస్త్రాన్ని వాడుకోవచ్చు.కాని, దేశ భద్రతకే ముప్పు కలిగించేలా, అనేక మంది వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా, కొందరి జీవితాలను రోడ్డునపడేసేలా వ్యవహరించిన కేసీఆర్ అండ్ కో టీమ్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై మాట్లాడను

- బాధ్యతాయుతమైన నాయకుడిగా ఫోన్ ట్యాపింగ్‌పై ఎలాంటి ప్రకటన చేయను : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశభద్రతకు సంబంధించినదన్న ఆర్ఎస్పీ
- ఎవరైనా తమ స్వార్థం కోసం ఫోన్ ట్యాపింగ్ చేస్తే శిక్షపడాలని వ్యాఖ్య
- ఈ వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బాధ్యతాయుతమైన రిటైర్డ్ పోలీస్ అధికారిగా, పౌరుడిగా, రాజకీయ నాయకుడిగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తాను ఎలాంటి బహిరంగ ప్రకటన చేయలేనని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది దేశభద్రతకు సంబంధించిన వ్యవహారమని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్య కేసు నిందితులను శిక్షించాలని కోరుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర పార్టీ నేతలు డీజీపీని కలిశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మీడియా ప్రశ్నించింది. దీనికి స్పందించిన ఆర్ఎస్పీ... ఈ వ్యవహారంపై తాను పబ్లిక్ స్టేట్మెంట్ ఇవ్వలేనన్నారు. ఒకవేళ ఎవరైనా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఫోన్ ట్యాపింగ్ టెక్నాలజీని ఉపయోగించుకుంటే... అలాంటి వారిని చట్టపరంగా తప్పకుండా శిక్షించాల్సిందే అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తప్పు చేస్తే శిక్షపడాలన్నారు. అయితే ఈ వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచకపోతే ఉద్యమమే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఏ నిర్ణయం తీసుకున్న భారీ ఉద్యమం మొదలవుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రేవంత్ తీరును గర్హించారు. రాష్ట్రంలో 80 శాతానికి పైగా ఎస్సీ ఎస్టీ బీసీల నోటి కాడ కూడును లాక్కునే ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు.

### కవిత బెయిల్ పిటిషన్లపై

# ఢిల్లీ హైకోర్టు తీర్పు రిజర్వ్

- బెయిల్ పిటిషన్లపై నిన్న వాదనలు వినిపించిన కవిత తరపు లాయర్లు
- నేడు వాదనలు వినిపించిన దర్యాప్తు సంస్థలు
- బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వ్ చేశారు. బెయిల్ పిటిషన్లపై సోమవారం కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈరోజు దర్యాప్తు సంస్థల తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు పూర్తయిన అనంతరం ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ కవిత మొదట రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ చుక్కెదురు కావడంతో ఆమె హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు.

# ప్రజా భవన్‌కు బాంబు బెదిరింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మరి కాసేపట్లో పేలిపోతుందంటూ.. ఫోన్ హైదరాబాద్లో బాంబు బెదిరింపు కాల్ కలకలం సృష్టించింది. ప్రజాభవన్ లో బాంబు పెట్టామని అగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. మరి కాసేపట్లో ప్రజాభవన్ను పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్ చేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. అయితే అందరినీ అధికారులు అక్కడ నుంచి ఖాళీ చేయించి తనిఖీ చేస్తున్నారు. మరో వైపు కేసు నమోదు చేసుకున్న అధికారులు ఆగంతకుడిని ట్రేస్ చేసే పనిలో పడ్డారు.

# ఆ కంపెనీ ద్వారా తెలంగాణలో కొత్త బ్రాండ్ బీర్

- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపణ
- తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతివ్వలేదని మంత్రి జూపల్లి చెప్పారన్న క్రిశాంక్
- తెలంగాణ ప్రభుత్వం సోమ్ డిస్టలరీస్‌కు అనుమతించిందన్న బీఆర్ఎస్ నేత
- ఈ కంపెనీ తెలంగాణకు వస్తున్న విషయం మంత్రికి తెలుసా? అని ప్రశ్న
- మధ్యప్రదేశ్‌లో బ్యాన్ చేసిన కంపెనీకి తెలంగాణలో అనుమతిచ్చారని ఆగ్రహం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సోమ్ డిస్టలరీస్ కంపెనీ ద్వారా తెలంగాణలో కొత్త బీర్ కంపెనీని తీసుకువస్తున్నారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ ఆరోపించారు. మద్యం తయారీ కంపెనీ సోమ్ డిస్టలరీస్ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లుగా ప్రచారం సాగుతోంది. ఈ అంశంపై సోమవారం క్రిశాంక్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతి ఇవ్వలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారని, కానీ ఆయన మాటలు అబద్ధమని తేలిపోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనుమతించిన సోమ్ డిస్టలరీస్లో కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ అవినీతికి పాల్పడ్డారని... ఇందుకు సంబంధించి గతంలో కేసు నడిచిందన్నారు. మధ్యప్రదేశ్లో ఈ సంస్థను సీజ్ చేశారన్నారు. ఆ కంపెనీ మీద అనేకసార్లు రైడ్స్ జరిగినట్లు తెలిపారు. 2013-14లో రూ.25 లక్షలు, 2019లో రూ.1.31 లక్షలు సోమ్ డిస్టలరీస్... కాంగ్రెస్ పార్టీకి విరాళాలు ఇచ్చిందన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేస్తే... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అక్రమ మద్యానికి తలుపులు తెరిచిందని ధ్వజమెత్తారు. సోమ్ డిస్టలరీస్ కంపెనీ తెలంగాణకు వస్తున్న విషయం మంత్రి జూపల్లికి తెలుసా? అని ప్రశ్నించారు. ఆ కంపెనీకి తెలంగాణలో బీర్లు అమ్మడానికి సీఎం రేవంత్ రెడ్డి డీల్ చేసి అనుమతి ఇచ్చారా? అని నిలదీశారు. సోమ్ డిస్టలరీస్ కంపెనీ కారణంగా మధ్యప్రదేశ్లో 65 మంది చనిపోయారన్నారు. అందుకే అక్కడ ఆ కంపెనీని బ్యాన్ చేశారన్నారు. అలాంటి కంపెనీకి తెలంగాణలో ఎలా అనుమతి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు.



# టైటాన్ తరహాలో మరో సాహస యాత్ర..!

- గత లోపాలను సవరిస్తూ ముందుకు
- ఇద్దరు పారిశ్రామిక వేత్తల సాహసాలు

**టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురితో బయలుదేరి వెళ్లి గల్లంతైన టైటాన్ మినీ జలాంతర్గామి విషాదాంతం సంగతి తెలిసిందే. ఆ ఘటన ప్రపంచవ్యాప్తంగా సంచనలం సృాఎష్టించింది. ఇప్పుడు అదే తరహాలో ఇద్దరు వ్యక్తులతో మరో యాత్రకు రంగం సిద్ధమవుతోంది. అమెరికాలోని ఒహాయోకు చెందిన రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్ లారీ కానర్.. ఈ సాహస యాత్రను సురక్షితంగా పూర్తిచేయొచ్చని నిరూపించాలనుకుంటున్నారు. ఈసారి ట్రిటాన్ సబ్మెరైన్స్  సహ వ్యవస్థాపకుడు పాట్రిక్ లాహేతో పాటు లారీ.. సముద్రంలో 12,400 అడుగుల లోతు వరకు వెళ్లనున్నారు. యుఎస్లోని ఒహియోలో ఉన్న రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్ లారీ కానర్, టైటానిక్ స్థాయికి సమానమైన లోతులకు ఇద్దరు వ్యక్తులను తీసుకెళ్లడం ద్వారా లోతైన సముద్ర యాత్రను సురక్షితంగా పూర్తి చేయవచ్చని నిరూపించడానికి ప్లాన్ చేస్తున్నారు. కానర్ మరియు ట్రిటాన్ సబ్మెరైన్ల సహ వ్యవస్థాపకుడు పాట్రిక్ లాహే 12,400 అడుగుల లోతులో టైటానిక్ సబ్మెర్షన్ జరిగిన దాదావు ఒక సంవత్సరం తర్వాత సబ్మెర్సిబుల్లో టైటానిక్ షిప్బ్రక్ జరిగిన ప్రదేశానికి వెళ్తారని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది.**

మహాసముద్రం ఎంతో శక్తివంతమైనదే అయినా.. సరైనమార్గంలో వెళితే అదొక అద్భుతమని, జీవితాన్ని మార్చేస్తుందని తెలియజేయాలని అనుకుంటున్నాను. ఈ మినీ జలాంతర్గామి రూపకల్పనకు పాట్రిక్ పదేళ్లకు పైగా కష్టపడ్డారు. గత ఏడాది టైటాన్ పేలుడు వార్త వినగానే వెంటనే నేను పాట్రిక్కు కాల్ చేశాను. దానికంటే మెరుగైన వెస్సెల్ను తయారుచేయాలని చెప్పాను అని కానర్ వెల్లడించారు. లాహే మాట్లాడుతూ.. పదేపదే సురక్షిత ప్రయాణాలు చేయగల, టైటాన్కు విరుద్ధమైన వాహక నౌకను చేయగలరని ప్రపంచానికి చాటిచెప్పాలని కానర్ నాకు చెప్పేవారు అని తెలిపారు. అయితే వారి ప్రయాణం ఎప్పుడు ఉంటుందో తెలియాల్సి ఉంది.  ఈమేరకు ఆయన ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు.గత ఏడాది జూన్లో అట్లాంటిక్ మహాసముద్రంలో సుమారు 13 వేల అడుగుల లోతులోని టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురు పర్యాటకులతో బయల్దేరిన టైటాన్ మార్గమధ్యలోనే పేలిపోయింది. టైటానిక్కు సుమారు 480 మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. అందులోని ఆక్సిజన్ నాలుగు రోజులకు (96 గంటలకు) సరిపడా ఉండటంతో ఉద్ధృాఎతంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అప్పటినుంచి ఈ మినీ జలాంతర్గామి సంస్థ ఓషన్గేట్ తన సాహసయాత్రలను నిలిపివేసింది. ఆ ఘటనలో ఓషన్గేట్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి స్టాక్టన్ రష్ కూడా ప్రాణాలు కోల్పోయారు. టైటాన్ యాత్రకు ముందూ, తర్వాత దాని భద్రతా ప్రమాణాలపై అనుమానాలు వ్యక్తంచేస్తూ విమర్శలు చేసినవారిలో లాహే కూడా ఒకరు కావడం గమనార్హం.కానర్ 20 మిలియన్ల విలువైన ఓడను రూపొందించాడు, ఇది ట్రిటాన్ 4000/2 అబిస్సాల్ ఎక్స్ప్లోరర్, అది యాత్రను నిర్వహిస్తుంది. పేరులో, 4,000 అనేది సబ్ చేరుకోగల మీటర్ల లోతును సూచిస్తుంది. కానర్ ది వాల్ స్ట్రీట్ జర్నల్తో మాట్లాడుతూ, సముద్రం చాలా శక్తివంతంగా ఉన్నప్పటికీ, మీరు సరైన మార్గంలో వెళితే, అది అద్భుతంగా మరియు ఆహ్లాదకరంగా ఉంటుందని మరియు నిజంగా ఒక రకమైన జీవితాన్ని మార్చగలదని నేను ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చూపించాలనుకుంటున్నాను.

పాట్రిక్ ఒక దశాబ్దం పాటు దీని గురించి ఆలోచిస్తూ మరియు రూపకల్పన చేస్తున్నాడు. కానీ మాకు అవసరమైన పదార్థాలు మరియు సాంకేతికతలు లేవు. మీరు ఐదేళ్ల క్రితం ఈ సబ్ని నిర్మించలేరు, అన్నారాయన.










## జూన్ 18న జరిగిన విపత్తు





విపత్తు లేకుండా ఇలాంటి ప్రయాణాలు సాగుతాయని ప్రపంచానికి చూపించాలని ఈ జంట నిర్ణయించుకుంది. జూన్ 18న జరిగిన విపత్తు పేలుడు కారణంగా టైటాన్ సబ్మెర్సిబుల్ ప్రయాణికులు మరణించారు. ఓషన్గేట్ ఎక్స్పెడిషన్స్ సిఈఓ స్టాక్టన్ రష్, బ్రిటీష్ బిలియనీర్ హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ డైవర్ పాల్-హెన్రీ నార్గోలెట్ మరియు పాకిస్థానీ వ్యాపారవేత్త షాజాదా దావూద్ మరియు అతని కుమారుడు  సులేమాన్ఐ సహా దుగురు మరణించారు. పేలుడులో మరణించిన ఐదుగురిలో స్టాక్టన్ రష్ కూడా ఉన్నారు; బ్రిటిష్ బిలియనీర్ మరియు అన్వేషకుడు హమీష్ హార్డింగ్, 58; పాకిస్థాన్లో జన్మించిన వ్యాపారవేత్త షాజాదా దావూద్, 48; అతని 19 ఏళ్ల కుమారుడు, సులేమాన్, ఇద్దరూ బ్రిటిష్ పౌరులు; మరియు ఫ్రెంచ్ సముద్ర శాస్త్రవేత్త పాల్-హెన్రీ నార్గోలెట్, 77. సబ్ను పైలట్ చేస్తున్న స్టాక్టన్ రష్, టైటానిక్ శిధిలాల ప్రదేశానికి వెళ్లడానికి ఒక వ్యక్తికి 250,000 వసూలు చేశాడు.కానర్ లాహేకి కాల్ చేసి, విషాదం తర్వాత కొత్త మరియు మెరుగైన ఉప రోజులను నిర్మించమని కోరినట్లు చెప్పాడు.  , మీకు తెలుసా, మనం చేయవలసింది ఏమిటంటే  పదే పదే మరియు సురక్షితంగా డైవ్ చేయగల సబ్ని నిర్మించడం మరియు మీరు అలా చేయగలరని మరియు టైటాన్ ఒక విరుద్ధమని ప్రపంచానికి ప్రదర్శించడం, ' లాహే చెప్పారు.

డీప్ సీ అడ్వెంచర్ పరిశ్రమలోని వివిధ విమర్శకులలో ఓషన్ గేట్ భద్రతా ప్రమాణాల గురించి ప్రశ్నించిన వారిలో లాహే కూడా ఉన్నారు. అతను రష్ యొక్క విధానాన్ని చాలా దోపిడీ అని పిలిచాడు. ప్రస్తుతానికి, లాహే మరియు కానర్ యొక్క సముద్రయానం ఎప్పుడు జరుగుతుందో అస్పష్టంగా ఉంది. అని తెలుస్తోంది.  పాట్రిక్ ఒక దశాబ్దం పాటు దీని గురించి ఆలోచిస్తూ మరియు రూపకల్పన చేస్తున్నాడు. కానీ మాకు పదార్థాలు మరియు సాంకేతికత లేదు, కానర్ చెప్పారు. మీరు ఐదు సంవత్సరాల క్రితం ఈ ఉపని నిర్మించలేరు.







## లారీ కానర్ గురించి

ఓసిగేట్ తర్వాత ప్రజల మనస్సుల్లోకి ప్రవేశించిన భయంతో లోతైన సముద్ర అన్వేషణ రంగం ఇప్పుడు సురక్షితంగా ఉందని చూపించడానికి అమెరికన్ బిలియనీర్ లారీ కానర్ వేరే రకమైన సబ్మెర్సిబుల్లో టైటానిక్ మునిగిపోయిన ప్రదేశాన్ని సందర్శించడానికి సముద్రపు లోతులకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నాడు. పేలుడు.

1. ఫోర్బ్స్ ప్రకారం, లారీ కానర్ డేటన్, ఓహియోకి చెందిన రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారు. అతను యునైటెడ్ స్టేట్స్ అంతటా విలాసవంతమైన అపార్ట్మెంట్ భవనాలలో పెట్టుబడి పెట్టే కానర్ గ్రూప్ వ్యవస్థాపకుడు
2. కానర్ గ్రూప్ ప్రస్తుతం కొలరాడో నుండి ఫ్లోరిడా వరకు 12 రాష్ట్రాలలో 51 అపార్ట్మెంట్ భవనాల 5 బిలియన్ డాలర్ల పోర్ట్ఫోలియోను కలిగి ఉంది మరియు నిర్వహిస్తోంది. సగటున, కార్పొరేషన్ ఐదున్నర సంవత్సరాలు గృాఎహాలను కలిగి ఉంది.
3. అలారీ కానర్ ఒహియో విశ్వవిద్యాలయం నుండి తన బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీని పొందాడు.
4. అతని ప్రారంభ రోజుల్లో, అతను ఇళ్ళకు రంగులు వేసాడు, కాలేజీ విద్యార్థులకు దెబ్బతిన్న లేబుల్ వైన్లను విక్రయించాడు మరియు శవాలను ఒక్కొక్కటి 5కి తీసుకున్నాడు.
5. 2021లో, అతను భూమిపై అత్యంత లోతైన బిందువు అయిన మరియానా ట్రెంచ్కి పరిశోధనా యాత్రకు వెళ్ళాడు మరియు 2022లో, అతను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి యాక్సియమ్ స్పేస్ యొక్క యాక్స్-1 మిషన్లో పాల్గొన్నాడు, ఫోర్బ్స్ నివేదించింది.
6. అవుట్లెట్ ప్రకారం, అతను 2024లో గ్రేటర్ డేటన్ స్కూల్ను స్థాపించాడు. ఇది తక్కువ-ఆదాయ విద్యార్థుల కోసం ఒహియోలో మొట్టమొదటి ప్రైవేట్, మత రహిత ప్రాథమిక పాఠశాల.





## ఏడు నెలలు నరకం చూశా.. 2 మంత్స్ బ్రెష్ చేసుకోలేదు!

రోడ్డు ప్రమాదం కారణంగా నరకం చూశానని టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ తెలిపాడు. అసలు తాను ప్రాణాలతో ఉంటాననే అనుకోలేదన్నాడు. రెండు నెలల వరకు బ్రెష్ చేయలేదని చెప్పాడు. 2022 డిసెంబర్ 30న రిషభ్ పంత్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.కొత్త ఏడాది తన తల్లికి సర్ప్రైజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఢిల్లీ నుంచి సొంత కారులో రూర్కీ బయలు దేరిన రిషభ్ పంత్.. నిద్రమత్తులో డివైడర్ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో రిషభ్ పంత్కు తీవ్ర గాయాలయ్యాయి. అతని బీఎండబ్ల్యూ కారు పూర్తిగా దగ్ధమైంది. రోడ్డుపై అటుగా వెళ్తున్న ఇతర ప్రయాణీకులు రిషభ్ పంత్ను రక్షించారు.

ఈ ప్రమాదంతో రిషభ్ పంత్ 15 నెలల పాటు ఆటకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2024 సీజన్తో మైదానంలోకి అడుగుపెట్టాడు. రీఎంట్రలో మునపటిలా సత్తా చాటి.. టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికే అమెరికాకు చేరుకున్న పంత్.. తాజాగా టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ హోస్ట్గా వ్యవహరించిన ఓ షోలో తన ప్రమాదానికి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

'రోడ్డు ప్రమాదం నా జీవితాన్ని పూర్తిగా మార్చింది. ఆ సమయం ఎంతో అనుభవంతో పాటు జీవితం విలువను తెలియజేసింది. తీవ్ర గాయాల కారణంగా ప్రాణాలతో ఉంటానో లేదో అనిపించింది. ఏడు నెలల పాటు నరకం చూశాను. భరించలేని నొప్పిని అనుభవించాను. దాదావు రెండు నెలలు బ్రష్ చేసుకోలేకపోయాను.

ఎయిర్పోర్ట్కు కూడా వెళ్లలేకపోయాను. ఎందుకంటే వీల్ ఛైర్లో కూర్చొని బయటి వ్యక్తులను చూడటం ఇబ్బందిగా అనిపించింది. చాలా భయంగా ఉండేది. కానీ, భగవంతుడు నన్ను రక్షించాడు. నాకు మరో అవకాశాన్ని ఇచ్చాడు.'అని రిషభ్ పంత్ భావోద్వేగానికి గురయ్యాడు.

ఐపీఎల్ 2024 సీజన్లో 13 మ్యాచ్లు ఆడిన రిషభ్ పంత్ 40.55 సగటుతో 446 పరుగులు చేశాడు. ఇందులో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపర్గా 11 క్యాచ్లు పట్టడంతో పాటు 5 స్టంపౌట్స్ చేశాడు.

### టీమిండియా హెడ్ కోచ్ రేసులో మోడీ, అమిత్ షా..

# బీసీసీఐకి భారీగా నకిలీ దరఖాస్తులు!

● నిన్నటితో ముగిసిన టీమిండియా హెడ్ కోచ్ దరఖాస్తు గడువు ● గడువు ముగిసే సమయానికి 3,400 దరఖాస్తులు వచ్చాయన్న బీసీసీఐ
● మోడీ, అమిత్ షా, సచిన్, షారుఖ్, ధోనీ పేర్లతో భారీగా నకిలీ దరఖాస్తులు



భారత పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ పదవి కోసం ఈ నెల భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నోటిఫికేషన్ విడుదల చేయగా గడువు ముగిసే సమయానికి 3,400 దరఖాస్తులు వచ్చాయని సమాచారం. అయితే, వీటిలో భారీ సంఖ్యలో ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, సచిన్ టెండూల్కర్, షారుఖ్ ఖాన్, ఎంఎస్ ధోనీ, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ పేర్లతో నకిలీ దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ గుర్తించింది. దీంతో ఇప్పుడు వాటిని ఏరివేసే పనిలో క్రికెట్ బోర్డు ఉంది. సోమవారం సాయంత్రంతో దరఖాస్తు గడువు ముగిసిన విషయం తెలిసిందే. కాగా, బీసీసీఐకి నకిలీ దరఖాస్తులు కొత్తేమీ కాదు గతసారి కూడా ఇలాగే బీసీసీఐకి అనేక నకిలీ దరఖాస్తులు వచ్చాయని తెలుస్తోంది.దరఖాస్తు ప్రక్రియ పబ్లిక్ డొమైన్ ద్వారా జరగడంతో చాలా మంది దరఖాస్తు ఫారమ్ను సులభంగా యాక్సెస్ చేయగలరు. ప్రస్తుతం ఇది బీసీసీఐ వెబ్సైట్లో అందుబాటులో ఉంది. అయితే, ఇకపై ఈ విధానం ద్వారా మేము దరఖాస్తులను ఆహ్వానించడానికి బదులు కొత్త ప్రక్రియలతో ముందుకు వస్తాం. ఇది నకిలీ దరఖాస్తులను పూర్తిగా నివారిస్తుంది అని బోర్డు వర్గాలు ఇండియాటుడే.ఇన్కి వెల్లడించాయి.

**కోచ్ రేసులో గౌతం గంభీరే ఫేవరెట్ :** భారత జట్టు ప్రధాన కోచ్ కావడానికి ఫేవరెట్లలో కేకేఆర్ మెంటార్ గౌతం గంభీర్ ఒకడని తెలుస్తోంది. ఈసారి కోల్కతా ఐపీఎల్ టైటిల్ గెలవడంతో గౌతీ ప్రధాన పాత్ర పోషించాడు. తనదైన మెంటర్షిప్తో జట్టుకు తోడుగా ఉండి ముందుకు నడిపించాడు. దీంతో కేకేఆర్ టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. చివరికి ఛాంపియన్గా నిలిచింది. ఈ నేపథ్యంలోనే గంభీర్పై బీసీసీఐ ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. అంతకుముందు భారత జట్టు హెడ్కోచ్ పదవి కోసం ఇద్దరు మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్లు జస్టిన్ లాంగర్, రికీ పాంటింగ్ పేర్లు బయటకు వచ్చాయి. వారు ప్రధాన కోచ్గా ఉండటానికి ఆసక్తి చూపలేదని కూడా కథనాలు వెలువడ్డాయి. పదవి కోసం సంప్రదించలేదని బీసీసీఐ సెక్రటరీ జైషా స్పష్టం చేశారు.కాగా, ప్రస్తుతం హెడ్కోచ్గా ఉన్న రాహుల్ ద్రవిడ్ పదవీకాలం జూన్ చివరి నాటికి ముగుస్తుంది. కొత్త కోచ్ పదవీకాలం జులై 1 నుంచి మొదలై 2027 డిసెంబరు 31 వరకు ఉంటుంది. అయితే ఈ కోచ్ పదవి కోసం ఇప్పటికే పలువురు మాజీ దిగ్గజాల పేర్లు వినిపించగా మరోసారి ఇండియన్ ప్లేయరే ఉంటాడా? లేక విదేశీ కోచ్పైవు బీసీసీఐ మొగ్గు చూవుతుందో తెలియాల్సి ఉంది.

# ఎక్స్పర్ట్స్ అంచనా.. టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే జట్లివే..!

● జూన్ 2 నుంచి 29వ తేదీ వరకు 2024 టీ20 ప్రపంచకప్ ● అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆతిథ్యం ● టీ20 వరల్డ్కప్ సెమీస్ చేరే జట్లేవో అంచనా వేసిన స్టార్ స్పోర్ట్స్ ఎక్స్పర్ట్స్ ● టీమిండియా కచ్చితంగా సెమీస్ చేరుతుందన్న ప్రతిఒక్క ఎక్స్పర్ట్స్ ● భారత్తో పాటు ఆసీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, విండీస్, పాక్కు సెమీస్ అవకాశాలంటూ అంచనా



అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2024 టీ20 ప్రపంచకప్.. జూన్ 2 నుంచి 29వ తేదీ వరకు జరగనుంది. ఈ నేపథ్యంలో టీ20 వరల్డ్కప్ సెమీస్ చేరే జట్లేవో స్టార్ స్పోర్ట్స్ ఎక్స్పర్ట్స్ అంచనా వేశారు. టామ్ మూడీ, సునీల్ గవాస్కర్, మాథ్యూ హేడెన్, ఆరోన్ ఫించ్, పాల్ కాలింగ్వుడ్, బ్రియన్ లారా, అంబటి రాయుడు, క్రిస్ మోరిస్, మహ్మద్ కైఫ్, శ్రీశాంత్ తమ అభిప్రాయాలను వెల్లడించారు. వీరిలో ప్రతి ఒక్కరూ టీమిండియా సెమీస్ చేరుతుందని చెప్పడం విశేషం. అలాగే భారత్తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, పాకిస్థాన్కు కూడా సెమీస్ అవకాశాలు అధికంగా ఉన్నాయని వారు తెలిపారు. ఈ ఎక్స్పర్ట్స్ తాలూకు అంచనాకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. దీంతో ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫ్యాన్స్ కూడా తమ జట్లను అంచనా వేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

ఇక ఈసారి ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు.. 5 గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. టీమిండియా గ్రూప్-ఏలో ఉంది. ఈ గ్రూపులో భారత్తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, అమెరికా ఉన్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు తన తొలి మ్యాచ్ను ఐర్లాండ్తో జూన్ 5వ తారీఖున ఆడనుంది. ఆ తర్వాత 9న దాయాది పాకిస్థాన్తో న్యూయార్క్లోనే తలపడనుంది. అనంతరం 12న అమెరికాతో (న్యూయార్క్), 15న కెనడాతో (ఫ్లోరిడా) తన తర్వాతి మ్యాచులు ఆడనుంది.

టీ20 వరల్డ్ కప్కు భారత స్క్వాడ్: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

రిజర్వ్ ప్లేయర్లు: శుభ్మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్



### అభిమానులపై నోరుపారేసుకున్న

# పాక్ కెప్టెన్ బాబర్ ఆజం..

పాకిస్థాన్ జట్టు 4 మ్యాచుల టీ20 సిరీస్ కోసం ప్రస్తుతం ఇంగ్లండ్లో పర్యటిస్తోంది. దీనిలో భాగంగా మూడో టీ20 కోసం పాక్ జట్టు కార్డిఫ్ వెళ్లింది. అయితే, కార్డిఫ్లో తనను కలవడానికి వచ్చిన అభిమానులతో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజం దురుసుగా ప్రవర్తించాడు. తనను చుట్టుముట్టిన ఫ్యాన్స్పై బాబర్ నోరుపారేసుకున్నాడు.

ఇంతకుముందెన్నడూ చూడని విధంగా వారిపై విరుచుకుపడ్డాడు. ఏకంగా సెక్యూరిటీతో అభిమానులను అక్కడి నుంచి తరిమికొట్టాల్సిందిగా ఆదేశించినట్లు సమాచారం. ఎప్పుడూ కామ్గా కనిపించే బాబర్ ఆజం ఇలా కోపోద్రిక్తుడు కావడం ఇదే తొలిసారి.

కాగా, మంగళవారం కార్డిఫ్ వేదికగా ఇంగ్లండ్, పాక్ మధ్య మూడో టీ20 మ్యాచ్ జరగనుంది. ఇక ఇప్పటికే నాలుగు మ్యాచుల టీ20 సిరీస్లో 1-0 తేడాతో ఆతిథ్య జట్టు ముందంజలో ఉంది.

# శివమ్ దూబెకు వార్నింగ్ ఇచ్చిన రింకూ సింగ్

ఐపీఎల్-2024 సీజన్ ముగిసింది. కోల్కతా నైట్ రైడర్స్ ఛాంపియన్గా నిలిచింది. చెపాక్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో సన్రైజర్స్ హైదరాబాద్పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచి ముచ్చటగా మూడోసారి టైటిల్ ముద్దాడింది. 2012, 2014 సీజన్లలోనూ కోల్కతా ట్రోఫీ నెగ్గిన సంగతి తెలిసిందే. కాగా, ఏడేళ్ల క్రితమే కేకేఆర్ ఫ్రాంచైజీలో అడుగుపెట్టిన రింకూ సింగ్ తొలిసారి ట్రోఫీని ముద్దాడాడు.

అనంతరం రింకూ సింగ్ ఎమోషనల్ అయ్యాడు. ఏడేళ్లుగా నిరీక్షణ ఫలించిందని, ఇదంతా పైవాడి లీల అని అన్నాడు. "నా ఏడేళ్ల కల నెరవేరింది. అంతిమంగా ట్రోఫీని అందుకున్నాను. మా జట్టు, గౌతమ్ గంభీర్ పట్ల ఎంతో గర్వపడుతున్నా. ఇదంతా పైవాడి లీల" అని రింకూ సింగ్ అన్నాడు. అయితే మరో అయిదు రోజుల్లో ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ను కూడా అందుకుంటానని రింకూ పేర్కొన్నాడు. "మొదట నొయిడాకు వెళ్తా. ఆ తర్వాత అమెరికా బయలుదేరుతాను. మీరు చూస్తుండి. ప్రపంచకప్ను కూడా అందుకుంటాను" అని రింకూ సింగ్ అన్నాడు. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న టీ20 ప్రపంచకప్ జూన్ 2 నుంచి ప్రారంభం కానుంది. అయితే రింకూ అసలు టీమిండియాకు ఎంపిక కాలేదు. కేవలం రిజర్వ్డ్ ప్లేయర్గా సెలక్ట్ అయ్యాడు. కానీ రింకూ కాన్ఫిడెంట్గా చెప్పడంతో కొత్త వాదన తెరపైకి వచ్చింది.కచ్చితంగా తుది జట్టులో ఎంపిక అవుతాననే ఆత్మవిశ్వాసంతో రింకూ సింగ్ చెప్పడంతో శివమ్ దూబెపై వేటు పడుతుందని భావిస్తున్నారంతా. మెగాటోర్నీకి భారత జట్టును ప్రకటించిన తర్వాత దూబె ప్రదర్శన తీసికట్టుగా మారింది. అయిదు మ్యాచ్లో కేవలం 46 పరుగులే చేశాడు. ఇందులో రెండు డకౌట్లు ఉండటం గమనార్హం. ఆర్సీబీతో జరిగిన కీలక మ్యాచ్తో ఒత్తిడికి చిత్తయ్యాడు. 15 బంతుల్లో ఏడు పరుగులే చేసి సీఎస్కే ఓటమికి ఓ కారణమయ్యాడు.

దీంతో దూబెపై వేటు పడటం ఖాయమే అని భావిస్తున్నారంతా. మరోవైపు గత సీజన్లో రింకూ 474 పరుగులతో సంచలన ప్రదర్శన చేసి టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. కానీ ఈ సీజన్లో 11 ఇన్నింగ్స్లో 168 పరుగులే చేశాడు. కేకేఆర్ టాప్ ఆర్డర్ చెలరేడంతో రింకూ చేతికి పని ఎక్కువగా దొరకలేదు. అయితే దూబెకు ప్రత్యామ్నాయంగా రింకూ ఎంపికవ్వడానికి మరో అంశం కలిసొస్తుంది.రింకూ ఫినిషర్ పాత్ర





సమర్థవంతంగా పోషించగలడు. భారత జట్టు కూర్పులో దూబెకు సరిపోయే నాలుగు, అయిదు స్థానాలు ఖాళీగా లేవు. కానీ ఫినిషర్ రోల్లో ఈజీగా చోటు దక్కించుకోవచ్చు. దీంతో వరల్డ్ కప్లో రింకూ ఎంట్రీ గ్యారెంటీలా అనిపిస్తుంది.

### సెమీస్‌కు చేరే జట్లు ఇవే

# లారా, గవాస్కర్ జోస్యం



మరో నాలుగు రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మహా సమరంలో విజేతగా నిలవడానికి ఈసారి ఏకంగా 20 జట్లు పోటీపడుతున్నాయి. దాదావు నెల రోజుల పాటు సాగే ఈ టోర్నీలో 55 మ్యాచ్లు జరగనున్నాయి. అయితే ప్రపంచకప్ ప్రారంభంకాక ముందే విజేతగా ఎవరు నిలుస్తారు? సెమీ ఫైనల్స్కు ఏఏ జట్లు దూసుకెళ్తాయనే చర్చ మొదలైంది.

బలాబలాను అంచనా వేస్తూ సెమీస్కు చేరే టీమ్స్ను కొందరు మాజీ క్రికెటర్లు ముందే అంచనా వేశారు. అయితే ఒక్కొక్కరి అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. సెమీ ఫైనల్స్కు అఫ్గానిస్థాన్ అర్హత సాధిస్తుందని వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా పేర్కొనడం గమనార్హం. మరోవైపు తెలుగు తేజం అంబటి రాయుడు ఆతిథ్య జట్టు వెస్టిండీస్ సెమీస్కు వెళ్లదని తేల్చేశాడు. జూన్ 2 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్కు వెస్టిండీస్తో పాటు అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

మాజీల అంచనాల ప్రకారం టీ20 వరల్డ్ కప్లో సెమీస్కు చేరే జట్లు ఇవే

అంబటి రాయుడు: భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా
బ్రియాన్ లారా: భారత్, ఇంగ్లండ్, వెస్టిండీస్, అఫ్గనిస్థాన్
సునీల్ గవాస్కర్: భారత్, ఇంగ్లండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా
కాలింగ్వుడ్: భారత్, ఇంగ్లండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా
క్రిస్ మోరిస్: భారత్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా
ఆరోన్ ఫించ్: భారత్, ఇంగ్లండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా
మహ్మద్ కైఫ్: భారత్, ఇంగ్లండ్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా
టామ్ మూడీ: భారత్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా
శ్రీశాంత్: భారత్, ఇంగ్లండ్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా

కాగా, మహా సమరంలో మునుపెన్నడూ లేని విధంగా ఇరవై దేశాలు బరిలోకి దిగుతున్నాయి. వీటన్నింటినీ అయిదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్లుగా విభజించారు. గ్రూప్ స్టేజ్లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి.సూపర్-8కు క్వాలిఫై అయిన ఎనిమిది జట్లను మళ్లీ రెండు గ్రూప్లుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్కు చేరుతాయి. సెమీస్లో గెలిచిన జట్లు జూన్ 29న బార్బడోస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ ఆడనుంది.

# కోహ్లి తన స్థాయిని తగ్గించుకోవాలి



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై టీమిండియా మాజీ ప్లేయర్ అంబటి రాయుడు తీవ్ర వ్యాఖ్యలను చేస్తూనే ఉన్నాడు. తాజాగా కోహ్లి గురించి మరోసారి విశ్లేషిస్తూ రాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అయితే దీనిపై లైవ్లోనే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్, స్పోర్ట్స్ యాంకర్ మయంతి లాంగర్ తీవ్రంగా తప్పుపట్టారు.

ఐపీఎల్-2024లో ఆర్సీబీ-సీఎస్కే ఆఖరి లీగ్ మ్యాచ్ ముగిసిన అనంతరం రాయడు రచ్చ లేవుతున్నాడు. ప్లేఆఫ్స్కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లో సీఎస్కేను మట్టికరిపించి బెంగళూరు తదుపరి దశకు దూసుకెళ్లింది. అప్పటి నుంచి చెన్నై మాజీ ప్లేయర్ అంబటి రాయుడు ఆర్సీబీ, కోహ్లిని లక్ష్యంగా చేసుకుంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నాడు. కోహ్లిని విమర్శించడం, ఆర్సీబీ ఓడిపోతే రాయుడు సంబరాలు చేసుకోవడం గమనార్హం.

దీంతో రాయుడు పట్ల నెట్టింట వ్యతిరేకత వస్తుంది. అయితే తాజాగా రాయుడు మరోసారి కోహ్లి గురించి ప్రస్తావించాడు. కోహ్లి తన ఆట స్థాయిని తగ్గించుకోవాలని, అప్పుడే ఆర్సీబీలో యువ క్రికెటర్లు ఒత్తిడి లేకుండా ఆడతారని అభిప్రాయపడ్డాడు. "విరాట్ కోహ్లి అత్యున్న ప్రమాణాలు నెలకొల్పాడు. అయితే తన జట్టులో ఉన్న యువ ఆటగాళ్లకు ఇది కష్టంగా మారుతుంది. ఆ స్థాయిలో ప్రదర్శన వాళ్లు అందుకోలేకపోతున్నారు. ఆ ప్రమాణాలతో కోహ్లి తనలా జట్టు ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాడు" అని రాయుడు అన్నాడు.

దానికి కెవిన్ పీటర్సన్ బదులిస్తూ.. అదేమి ప్రతికూలంగా మారదని, యువకులకే మేలే జరుగుతుందని అన్నాడు. రాయుడు స్పందిస్తూ కోహ్లిలా ఎవరూ ఉండలేరని, కానీ కోహ్లిలా అవ్వడానికి ట్రై చేస్తూ భారాన్ని ఎదుర్కొంటారని పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలతో మయంతి లాంగర్ కూడా ఏకీభవించలేదు. ఆర్సీబీలో యువ ఆటగాడు రజత్ పటిదార్ సత్తాచాటుతున్నాడని తెలిపారు.

దానికి అంబటి రాయడు రియాక్ట్ అయ్యాడు. "రజత్ పటిదార్.. రజత్ పటిదార్ మాత్రమే అవ్వగలడు. కోహ్లి కాలేడు. ఆర్సీబీ మేనేజ్మెంట్ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. జట్టులో 11 మంది కోహ్లిలు ఉండలేరు. ఓ కోహ్లి, మిగిలిన పది మంది ఆటగాళ్లు ఉంటారు. వాళ్లకంటూ ఓ ప్రత్యేకత ఉంటుంది. బలాలు,బలహీనతలు ఉంటాయి. ఉన్న వనరులను చక్కగా ఉపయోగించుకునేలా ఆర్సీబీ ప్రయత్నించాలి"

"తొలి సీజన్లోనే జట్టును గెలిపిస్తారని ఆశించకూడదు. కాస్త సమయం ఇవ్వాలి. మ్యాచ్ విన్నర్గా వాళ్లు ఎదిగేలా చూడాలి. ఇక యువకులను ప్రోత్సహించడం, విడిచిపెట్టడం వంటి విషయాల కోసం విరాట్ కోహ్లి తన ప్రమాణాలను తగ్గించుకోవాలి" అని రాయుడు అన్నాడు.

సూర్య cinema@suryaa.com

విజయవాడ
బుధవారం
29 మే 2024



సూర్య సినిమా

# ఇదేదో కొత్తగా.. కపుల్ సాంగ్



"పుష్ప 2" కోసం పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, "పుష్ప: ది రైజ్" విజయం తరువాత మరింత అంచనాలను నెలకొల్పింది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇటీవల, "పుష్ప 2" టీమ్ టైటిల్ సాంగ్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ పాటకు విశేష స్పందన వచ్చింది. మేకర్స్ ఈ సక్సెస్‌ని కొనసాగిస్తూ, మే 29న ఉదయం11 గంటల7 నిమిషాలకు మరో పాటను విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సాంగ్‌లో రష్మిక మందన్నా, అల్లు అర్జున్ తమ స్టెప్పులతో మరింత ఆకట్టుకోబోతున్నారు. దేవిశ్రీ ప్రసాద్ అందించిన ఈ సంగీతం పుష్పరాజ్, శ్రీవల్లి మధ్య ఉన్న కెమిస్ట్రీని హైలెట్ చేయనుంది. అయితే ఇది కాస్త కొత్తగా కపుల్ సాంగ్ అంటూ ప్రమోట్ చేస్తున్నారు. "సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ" అనే ఈ పాటలో తన ఐకానిక్ స్టెప్పుతో కూడా ఈ జోడి ఆకట్టుకోబోతోంది. ఈ కపుల్ సాంగ్ శ్రేయ ఘోషల్ పాడారు, పాట మంచి మెలోడీగా ఉండేలా ఉంది. ఇక రీసెంట్‌గా మరో స్టిల్ విడుదల చేయగా జోడి లేటెస్టు ట్రెండుకు తగ్గట్లే రెడీ అయ్యి రొమాంటిక్ స్టిల్ ఇచ్చారు. చూస్తూంటే ఇది ట్రెండ్ అయ్యేలా ఉందనిపిస్తోంది. "పుష్ప 2" లో మొత్తం 5 పాటలు ఉంటాయని సమాచారం. సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రతి సారి హిట్ అని చెప్పవచ్చు. అల్లు అర్జున్‌తో కలిసి వచ్చిన ప్రతి సినిమాకు బెస్ట్ మ్యూజిక్ తో మెప్పించినట్లు, ఈ సారి కూడా అలాగే ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## మెగాస్టార్‌కి గోల్డెన్ వీసా

యూఏఈ ప్రభుత్వం గోల్డెన్ వీసా మంజూరు చేసిన భారతీయుల జాబితాలో మెగాస్టార్ చిరంజీవి కూడా చేరారు. యుఎఇ సాంస్కృతిక పర్యాటక శాఖ టాలీవుడ్ మెగాస్టార్‌కు ఎంతో ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ వీసాను మంజూరు చేసింది. ఈ వీసా కాలపరిమితి పది సంవత్సరాలు. సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరబ్ ప్రభుత్వం ఇటీవల గోల్డెన్ వీసా మంజూరు చేసింది. ఇప్పుడు చిరంజీవికి ఆ ఘనత దక్కింది. యుఎఇ ప్రభుత్వం మొదటిసారిగా 2019లో గోల్డెన్ వీసా కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చింది. ఈ వీసాకు చాలా ఫీచర్స్ ఉన్నాయి. విశేష వీసా విధానంతో విదేశీయులు జాతీయ స్పాన్సర్ అవసరం లేకుండా తమ దేశంలో నివసించడానికి, పని చేయడానికి లేదా చదువుకోవడానికి వీలు కల్పిస్తుంది. వీసా హోల్డర్లు యుఎఇ ప్రధాన భూభాగంలో వారి వ్యాపారంపై 100 శాతం యాజమాన్యాన్ని కలిగి ఉంటారు. ఐదు లేదా 10 సంవత్సరాల కాలానికి ఉండే ఈ వీసాలు స్వయంచాలకంగా పునరుద్ధరించుకనే వీలుంది. చిరంజీవి కంటే ముందు ఆయన వారసుడు



రామ్ చరణ్, కోడలు ఉపాసన కామినేని .. మేనల్లుడు అల్లు అర్జున్‌కు ఈ గౌరవనీయమైన వీసా మంజూరు అయింది. తాజాగా చిరంజీవికి దక్కిన గౌరవం భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులను ఆనందపరిచింది.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

కేంద్రంలో ఏర్పడే నూతన ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి భారత రత్న పురస్కారం అందించాలని మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ చైర్మన్ శ్రీ టి. డి. జనార్ధన్ డిమాండ్ చేస్తూ ఆమేరకు తమ కమిటీ తీర్మానం చేస్తోందని తెలి



పారు. ఎన్టీఆర్ 101 వ జయంతి పురస్కరించుకొని ఫిల్మ్ నగర్ కల్చరర్ సెంటర్ (ఎఫ్ఎన్ సి సి) లో ఎన్టీఆర్ ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జీవించి ఉండగా ఆయనకు వ్యక్తిగతంగా సేవలు అందించిన ఎన్టీఆర్ వ్యక్తిగత వైద్యులు డా సోమరాజు, డా బి. ఎన్. ప్రసాద్, డా డి ఎన్ కుమార్ లతో పాటు వ్యక్తిగత సహాయకులు పి. ఏ గా పని చేసిన శివరామ్, వంటమనిషి బీరయ్య, సహాయ మేకప్ మెన్ అంజయ్య, డ్రైవర్ రమేష్, ఆఫీస్ అటెండెంట్ చంద్రశేఖర్ యాదవ్, ఎన్టీఆర్ అభిమానులు మన్నే సోమేశ్వర రావు, బొప్పన ప్రవీణ్, ఎన్టీఆర్ నఫీజ్, కొడాలి ప్రసాద్, ఈదర చంద్ర వాసులకు కమిటీ చైర్మన్ శ్రీ టి. డి. జనార్ధన్ సారధ్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎన్టీఆర్ కుమారుడు శ్రీ నందమూరి రామకృష్ణ, తెలుగు దేశం నాయకులు శ్రీ కనుమూరి రామకృష్ణం రాజు (ఆర్ ఆర్ ఆర్), మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ, ప్రముఖ నిర్మాత శ్రీ కె. ఎస్ రామారావు, ప్రముఖ నిర్మాత శ్రీ ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, పుండరీ కాంక్షయ్యగారి తనయులు శ్రీ అట్లూరి నాగేశ్వర రావు పాల్గొని శ్రీ ఎన్. టి. రామారావుగారితో తమకున్న అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని, ఆయనలోని విశిష్ట లక్షణాలను గుర్తు చేశారు.

## ఆనంద్ మొహంలో నవ్వు చూడాలనుకుంటున్నా



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం..గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా కనిపించనున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం..గణేశా" ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. నేషనల్ క్రష్ రశ్మిక మందన్న అతిథిగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రష్ రశ్మిక మందన్న మాట్లాడుతూ – "గం..గం..గణేశా" ఈ టీమ్ అందరికీ ఎంత ముఖ్యమో నాకు తెలుసు. మనకంటూ ఒకరి సపోర్ట్ ఉండాలి. సినిమా ఇండస్ట్రీలోకి వచ్చాక నేను అది ఫీలయ్యాను. ఆనంద్ నాకు ఒక బ్రదర్. అతనికి తెలియదు అతని మీద నేను చాలా డిపెండ్ అవుతుంటా. ఈ సినిమా సక్సెస్ అందుకుంటే ఆనంద్ మొహంలో నవ్వు ఉంటుంది. ఆ నవ్వు చూడాలని కోరుకుంటున్నా. "గం..గం..గణేశా" సాంగ్స్ కు నేను డ్యాన్సులు చేశా. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ చాలా బాగుంది. డైరెక్టర్ ఉదయ్ కు ఈ సినిమా బిగ్ సక్సెస్ ఇవ్వాలి. "గం..గం..గణేశా" లో రుద్ర, ఇమ్మాన్యుయేల్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఇమ్మాన్యుయేల్ వీడియోస్ చూస్తే నవ్వు ఆగదు. ప్రొడ్యూసర్స్ వంశీ, కేదార్, అనురాగ్ కు ఈ సినిమా లాభాలు తీసుకురావాలి. బేబి మూవీ చూశాక సాయి రాజేశ్ గారి డైరెక్షన్ లో తప్పకుండా నటించాలని అనిపించింది అన్నారు.

## మహా రాగ్ని టీజర్



ప్రముఖ నిర్మాత చరణ్ తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం మహారాగ్ని. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలీవుడ్ స్టార్ నటులు కాజోల్, ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. వీరితో పాటు స్టార్ కాస్టింగ్ నసీరుద్దీన్ షా, సంయుక్త మీనన్, జిషు సేన్ గుప్తా, ఆదిత్య సీల్ తదితరలు నటిస్తునారు. ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ విడులైంది. టీజర్ మొదటి షార్ట్ నుంచి చివరి షాట్ వరకు అత్యంత ఉత్కంఠంగా రంజింప్ జేసింది. ఈ టీజర్‌లో ముఖ్యంగా ప్రధాన క్యారెక్టర్‌లను ఇంట్రడ్యూస్ చేశారు. ప్రభుదేవా స్వాగ్, యాక్షన్ సీక్వెన్సెస్ అదిరిపోయాయి. బ్యూటీ సంయుక్త మీనన్ చాలా ఇంటెన్స్ పాత్రలో కనిపిస్తున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. అలాగే నసీరుద్దీన్ షా క్యారెక్టర్ ను కూడా రివీల్ చేశారు. ఇక చివరిగా డైనమిక్ లేడీ, బాలీవుడ్ బ్యూటీ కాజోల్ ఎంట్రీనే అద్భుతంగా ఉంది. జాతరలో ఫైట్ చేసే సీన్, తాను చెప్పే డైలాగ్ గూజ్ బమ్స్ తెప్పిస్తున్నాయి. మహా రాగ్ని క్వీన్ ఆఫ్ క్వీన్స్ ట్యాగ్ లైన్‌తో వచ్చిన ఈ టీజర్ అశేష ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ముఖ్యంగా టీజర్ లో విజువల్ ఎఫెక్ట్స్ అత్యద్భుతంగా ఉన్నాయి అని చెప్పవచ్చు. బాలీవుడ్ బాద్షా షారుఖాన్ నటించిన జవాన్ చిత్రానికి పనిచేసిన జీకే విష్ణు మహారాగ్ని చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న విషయం తెలిసిందే. ప్రతి ఫ్రేమ్ లో ఆయన పనితనం గొప్పగా ఆవిష్కరించింది. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకి వెన్నుముక అనేది టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. గూస్ బంప్స్ తెప్పించే బిజిఎం అందించాడు.

## బచ్చల మల్లి ఫస్ట్ లుక్

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో కనిపించారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్ లో రిక్షా మీద



కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్‌లోని ఈ అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్, బచ్చల మల్లి ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అని సూచిస్తుంది. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోంది. రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్ లో రూపొందుతున్న బచ్చల మల్లిలో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సీతా రామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, మానాడు, రంగం, మట్టి కుస్తి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు.

## ఘనంగా 'జయహెూ రామానుజ' ట్రైలర్



లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహెూ రామానుజ'. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ, సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ జూలై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 'జయహెూ రామానుజ' సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ – దేవుడి ముందు అందరూ సమానమేననే గొప్ప సందేశాన్ని మానవాళికి అందించిన గురువు శ్రీ రామానుజాచార్యుల వారు. కుల, మత బేధం లేకుండా మనుషులంతా ఒక్కటేనని ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరం పాటించాలి. ఆ శ్రీ రామానుజాచార్యుల వారి అనుమతితోనే జయహెూ రామానుజ సినిమాను సాయి వెంకట్ రూపొందించాడని అనుకుంటున్నాను. ఇలాంటి మరెన్నో ప్రయత్నాలు జరగాలి. మానవాళి బాగుండాలని కోరుకుంటూ సాయి వెంకట్ కు నా తరుపు ఆశీస్సులు అందజేస్తున్నాను అన్నారు.

## నందమూరి తారక రామారావుగారి 101 వ జయంతి వేడుకలు

నేడు విశ్వవిఖ్యాత పద్మశ్రీ నందమూరి తారక రామారావుగారి 101వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు తెలుగు సినీ ప్రముఖులతో ఫిలింనగర్‌లో ఎన్టీఆర్‌గారి విగ్రహం వద్ద జయంతి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ప్రముఖులందరూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ నందమూరి మోహన్ కృష్ణగారు, నందమూరి మోహన్



రూపగారు, ఎమ్మెల్యే శ్రీమాగంటి గోపీనాథ్‌గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్‌గారు, సెక్రటరీ శ్రీ ప్రసన్న కుమార్ గారు, ఫిలింనగర్ కల్చరల్ కమిటీ సెక్రటరీ శ్రీ మోహన్ ముళ్లపూడిగారు, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ శ్రీ వెల్దండ వెంకటేష్‌గారు, యూసఫ్ గూడా కార్పొరేటర్ శ్రీ బండారి రాజ్ కుమార్ పటేల్‌గారు, బిజెపి కార్యదర్శి శ్రీ చంద్ర మధుగారు మరియు కొంత మంది ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎన్టీ ఆర్‌గారు విగ్రహానికి పూలమాలతో సత్కరించి జోహార్ ఎన్టీఆర్ నినాదాన్ని గట్టిగా వినిపించారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి నందమూరి తారక రామారావు గారి 101 వ జయంతి వేడుకలు ఘనంగా జరిపించారు.

## నందమూరి కళ్యాణ్ రామ్ ది ఫిస్ట్ ఆఫ్ ఫ్లేమ్

తన తాతగారు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావుగారి జయంతి సందర్భంగా, నందమూరి కళ్యాణ్ రామ్, దర్శకుడు ప్రదీప్ చిలుకూరితో చేస్తున్న తన 21 వ చిత్రం గ్లింప్స్ ని చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు చనందమూరి కళ్యాణ్‌రామ్21ని నిర్మిస్తున్నారు. ది ఫిస్ట్ ఆఫ్ ఫ్రేమ్ అనే గ్లింప్స్ కళ్యాణ్ రామ్‌ని యాక్షన్-ప్యాక్డ్‌గా సరికొత్త గెటప్‌లో ప్రజెంట్ చేసింది. వీడియోలో కళ్యాణ్ రామ్ తన పిడికిలిని చూపించడం తన క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్‌గా వుంటుందో తెలియజేసింది. వీడియోలో పవర్ ఫుల్‌గా కనిపించారు కళ్యాణ్ రామ్. ఈ హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్ విజువల్స్ గ్రాండ్‌గా వున్నాయి. ఈ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో ప్రముఖ నటీనటులు





నటిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'సరి లేరు నీకెవ్వరు' సినిమాలో నటించిన విజయశాంతి చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమాకి సైన్ చేశారు. ఇది కర్తవ్యం పాత్ర తరహాలో పవర్ ఫుల్ డైనమిక్ పాత్ర కానుంది. ఈ చిత్రంలో సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.

## ప్రేక్షకులను ఎంగేజ్ చేసే "భజే వాయు వేగం"



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు ప్రశాంత్ రెడ్డి రన్ రాజా రన్ సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో వర్క్ చేశాను. ఆ తర్వాత సాహెూకు కంటిన్యూ అయ్యాను. కోవిడ్ కు ముందు ఈ సబ్జెక్ట్ ఓకే అయ్యింది. కార్తికేయ అప్పుడు చావు కబురు చల్లగా, రాజా విక్రమార్క చేస్తున్నాడు. కోవిడ్ వల్ల ఏడాదిన్నర టైమ్ వేస్టయింది. "భజే వాయు వేగం" సినిమా షూటింగ్ మొదలుపెట్టి 70 పర్సెంట్ కంప్లీట్ చేసిన తర్వాత కార్తికేయ బెదురులంక షూటింగ్ కు వెళ్లాడు. అది ఫినిష్ చేసి వచ్చాక మా "భజే వాయు వేగం" కంప్లీట్ చేశాం. "భజే వాయు వేగం" కథ ప్రకారం ఫస్టాఫ్ కు ఒక పర్ ఫార్మర్ కావాలి. సెకండాఫ్ లో హీరోయిజం ఎలివేట్ కావాలి. అలా చూస్తే కార్తికేయ నాకు బెస్ట్ ఆప్షన్ అనిపించాడు. అతను పర్ ఫార్మెన్స్ చేస్తాడు, హీరో పర్సనాలిటీ ఉంటుంది. కార్తికేయను ఎంచుకోవడానికి కారణమిదే. అలాగే హీరోయిన్ ఒక మిడిల్ క్లాస్ లొకాలిటీలో పెరిగే సంప్రదాయబద్దమైన అమ్మాయి. ఐశ్వర్య మీనన్ ప్రొఫైల్ చూస్తుంటే మొత్తం హాఫ శారీ, చీరకట్టులో ఫొటోస్ తో కనిపించింది. ఆమె ఈ మూవీలో ఇందు క్యారెక్టర్ కు కరెక్ట్ ఆప్షన్ గా భావించా. "భజే వాయు వేగం" సినిమా కొంత డిలే కావడానికి కారణాలు ఉన్నాయి. కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల ఎడిట్ చేసిన వెర్షన్ ఫుటేజ్ పోయింది. మళ్లీ ఆ ఎడిటింగ్ కోసం మూడు నెలల టైమ్ అదనంగా పట్టింది. పోస్ట్ ప్రొడక్షన్ లో క్వాలిటీ కోసం కొంత టైమ్ అదనంగా తీసుకున్నాం.

## 'పణి' ఫస్ట్ లుక్



జోజు జార్జ్ ప్రతి ఒక్కరికి సుపరిచయమైన నటుడు. ఎన్నో చిత్రాల్లో మెమొరబుల్ రోల్స్ పోషించారు. అద్భుతమైన నటన కనబరిచారు. నటుడిగా కొనసాగుతూనే జోజు జార్జ్ డెబ్యూ డైరెక్టర్ గా 'పణి ' అనే చిత్రంతో ఆడియన్స్ ముందుకు వస్తున్నాడు. పణి చిత్ర యూనిట్ తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ చేసింది. జోజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మాస్ కథాంశం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ , రివేంజ్ డ్రామాగా అలరించబోతోంది. జోజు ఈ చిత్రానికి దర్శకుడు మాత్రమే కాదు.. ఈ చిత్ర కథానాయకుడు కూడా ఆయనే. జోజు నుంచి చిత్రాలు కోరుకునే వారు ఈ ఫస్ట్ లుక్ తో సూపర్ హ్యాపీగా ఉన్నారు. అభినయ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఫస్ట్ లుక్ ఇప్పుడే రిలీజ్ చేశారు. మూవీ 100 రోజుల షూటింగ్ పూర్తయ్యాక థియేటర్స్ లోకి రానుంది. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ సాగర్, జునైస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.తన 28 ఏళ్ళ సినీ కెరీర్ లో జోజు తొలిసారి దర్శకత్వం వహిస్తున్నారు. జోజు జూనియర్ ఆర్టిస్ట్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, హీరోగా నటించారు. ఇప్పుడు ఆయన పేరు ముందు డైరెక్టర్ అనే పదం చేరబోతోంది. జోజు నటుడిగా కార్తీక్ సుబ్బరాజ్, సూర్య చిత్రంతో పాటు బాలీవుడ్ లో అనురాగ్ కశ్యప్ చిత్రంలో కూడా నటిస్తున్నాడు. పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కుతున్న అనురాగ్ కశ్యప్ చిత్రాన్ని జోజు స్వయంగా నిర్మిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.